www.prajanaava.in
Telugu Daily
# ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
పేజీలు : 8 | వెల రూ.5.00
Published from: Karimnagar, Circulated to : Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar
హైదరాబాద్ | సంపుటి : 02 సంచిక : 206 | ఆదివారం | 5 జనవరి, 2025

ప్రజానావ పాఠక మహాశయులకు విజ్ఞప్తి
తెలుగు రాష్ట్రాల్లో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రజానావ దినపత్రికలో అతి తక్కువ ధరకే ప్రకటనలివ్వండి!
వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు.
: 99484 33277 / 7288825681



ప్రభుత్వాన్ని కూల్చేందుకు
## కుట్రలు
- ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

02



సీఎం రేవంత్‌రెడ్డి
## క్షమాపణ చెప్పాలి
- మాజీ మంత్రి కేటీఆర్

03



కేటీఆర్‌పై పెట్టిన కేసు
## చెత్త కేసు
- ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు

02



తరగతి గదిలో ఒంటరి బాలికపై
## టీచర్ లైంగికదాడి
- ముంబైలో దారుణం

03

# తెలియకుండానే తెలుగు అంతరించే ప్రమాదం



- ప్రాథమిక స్థాయి వరకు తెలుగులోనే బోధన
- తెలుగులో కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు
- సినిమా పేర్లు తెలుగులో ఉండాల్సిందే
- ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కిషన్ రెడ్డి


2 లో

ఇకపై ప్రతి సోమవారం
# వినతుల స్వీకరణ

హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం

02





## నాంపల్లి కోర్టుకు అల్లు అర్జున్
- ష్యూరిటీలపై సంతకం

02



# పోలవరంతో భద్రాద్రి రామాలయానికి ముప్పు

ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం



- బనకచర్లకు అనుమతులు లేవన్న అధికారులు
- అవసరమైతే గోదావరి బోర్డుకు ఫిర్యాదు
- ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సమీక్ష

ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టుతో తెలంగాణపై పడే ప్రభావంపై అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఇవాళ ఇరిగేషన్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**ప్రజానావ, హైదరాబాద్ :** పోలవరం ప్రాజెక్టు కారణంగా తెలంగాణపై పడే ప్రభావాన్ని అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈమేరకు ఐఐటీ హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని సూచించారు. ఐఐటీ హైదరాబాద్ బృందంతో సమన్వయం చేసుకునేందుకు ప్రత్యేక అధికారిని

మిగతా 2 లో

# వ్యవసాయ భూములకే రైతుభరోసా

- ఎకరాకు 12 వేలు ఇవ్వాలని నిర్ణయం
- భూమిలేని కుటుంబాలకు కూడా..
- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఆర్థిక సాయం
- వ్యవసాయేతర భూములకు లేదని స్పష్టీకరణ
- జనవరి 26 నుంచి పథకాల అమలు
- వివరాలు వెల్లడించిన సీఎం రేవంత్ రెడ్డి



**ప్రజానావ, హైదరాబాద్:** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవసాయేతర భూములను మినహా యించారు. రాళ్లూ,రప్పలు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తునన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉన్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు.

మిగతా 2 లో

## మహిళల ఆర్థిక బలోపేతానికి కృషి

- వ్యాపారాలకు వీలుగా వడ్డీలేని రుణాలు
- మంత్రి సీతక్క వెల్లడి

03





ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను
## పట్టించుకోని కాంగ్రెస్

- గ్రామాల నుంచి పట్టణలకు పెరిగిన వలసలు
- గ్రామాలు, పట్టణాలకు గ్యాప్ పెరుగుతూనే ఉంది
- ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** వెనకబడిన వర్గాలై న ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రం పట్టించుకోలేదని ప్రధాని మోడీ విమర్శించారు. దాంతో గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరిగాయన్నారు. ఫ లితంగా పట్టణాల్లోనూ పేదరికం పెరిగిపో యిందన్నారు. సమాజంలో ఎన్నో మార్పు లు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య గ్యాప్ పెరుగుతూనే ఉందని

మిగతా 2 లో

## ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో పేలుడు

ఒకరి మృతి.. మరొకరి పరిస్థితి విషమం
మృతుడు కనకయ్యగా గుర్తింపు
ఘటనాస్థలిని సందర్శించిన విప్



02

# ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను పట్టించుకోని కాంగ్రెస్



మొదటి పేజీ తరువాయి

ప్రధాని నరేంద్ర మోడీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజ సాధికారతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలే గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయని చెప్పుకొచ్చారు. ఇక, మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ సర్కార్ కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేసేందుకు సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరం. ఇక, కరోనా సమయంలో భారత్‌లోని మారుమూల గ్రామల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకున్నామని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ఇక, డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను మారుమూల గ్రామాలకు అనుసంధానం చేశామని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తెలిపారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను పొందుతున్నారని చెప్పుకొచ్చారు. అలాగే, పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు, మౌలిక వసతులు అందిస్తున్నాం.. పీఎం-కిసాన్ పథకం ద్వారా, రైతులకు కేంద్ర ప్రభుత్వం రూ.3 లక్షల కోట్ల ఆర్థిక సహాయం అందిస్తుంది.. అలాగే, తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల వల్ల గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిపోయిందని నరేంద్ర మోడీ వెల్లడించారు. సమాజంలో ఎన్ని మార్పులు వస్తున్నా గ్రామాలకు, పట్టణాలకు మధ్య అంతరం పెరుగుతూనే ఉందని ప్రధాని ఆవేదన వ్యక్తంచేశారు. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు ప్రస్తుతం తమ పాలనలో సమాన హక్కులు పొందుతున్నాయని ప్రధాని పేర్కొన్నారు. సమాజ సాధికారతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, పాటిస్తున్న విధానాలు గ్రామీణ భారతంలో కొత్త శక్తిని నింపుతున్నాయన్నారు. మారుమూల గ్రామాల ప్రజలను దేశ అభివృద్ధిలో భాగం చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. గ్రామీణ ఆర్థికవ్యవస్థను బలోపేతం చేయడానికి సమ్మిళిత ఆర్థిక విధానాలు అవసరమని పేర్కొన్నారు. కొవిడ్ సమయంలో భారత్‌లోని మారుమూల ప్రాంతాల ప్రజలు ఆ మహమ్మారిని ఎలా ఎదుర్కొంటారని ప్రపంచ దేశాలు అనుమానం వ్యక్తంచేసినట్లు మోదీ పేర్కొన్నారు. కానీ తమ ప్రభుత్వం క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొంటూ మారుమూల ప్రాంతాల ప్రజలకు సైతం మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకుందన్నారు. డిజిటల్ టెక్నాలజీ సహాయంతో దేశంలోని అత్యుత్తమ వైద్యులు, ఆసుపత్రులను గ్రామాలకు అనుసంధానించామని వెల్లడించారు. గ్రామాలలోని ప్రజలు ప్రస్తుతం టెలీమెడిసిన్ సౌకర్యాలను సైతం పొందుతున్నారన్నారు. పల్లెల్లోని ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీరు, మౌలిక వసతులు అందిస్తున్నామని మోదీ పేర్కొన్నారు. తమ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పథకాల మూలంగా గ్రామీణ భారతంలో పేదరికం దాదాపు 26 శాతం నుంచి 5 శాతానికి తగ్గిందని వెల్లడించారు.

## నాంపల్లి కోర్టుకు హాజరైన అల్లు అర్జున్

**ప్రజానావ, హైదరాబాద్:** బెయిల్ మంజూరు కావడంతో హీరో అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయి పూచీకత్తు సమర్పించారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో ఏ11గా ఉన్న అల్లు అర్జున్‌కు నాంపల్లి కోర్టు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే. దీంతో పూచీకత్తు సమర్పించేందుకు, మేజిస్ట్రేట్ ముందు కొన్ని పత్రాలపై సంతకాలు చేసేందుకు అల్లు అర్జున్ నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. రెండు షూరిటీలను, వ్యక్తిగతంగా బాండ్ ను బన్నీ సమర్పించారు. అల్లు అర్జున్ పర్సనల్ మేనేజర్ మరొక షూరిటీ ఇచ్చారు. అల్లు అర్జున్ వెంట ఆయన మావయ్య చంద్రశేఖర్ రెడ్డి, ఉన్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఈలోపు రెగ్యులర్ బెయిల్ కోసం ట్రయల్ కోర్టును అల్లు అర్జున్ ఆశ్రయించారు. ఓవైపు పోలీసుల తరపు న్యాయవాదులు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేయవద్దని కోరారు. బన్ని తరపు న్యాయవాదులు మాత్రం బెయిల్ కోసం గట్టిగా వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయస్థానం చివరకు అల్లు అర్జున్‌కు బెయిల్ మంజూరు చేసింది. దీంతో షూరిటీస్ సమర్పించేందుకు అల్లు అర్జున్ కోర్టుకు చేరుకున్నారు. ఇప్పటికే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో అల్లు అర్జున్‌ను పోలీసులు అరెస్ట్ చేయగా.. ఆయనకు తెలంగాణ హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

## కేటీఆర్‌పై పెట్టిన కేసు చెత్త కేసు

**ప్రజానావ, హైదరాబాద్:** ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ పైన పెట్టిన కేసు దేశంలోనే చెత్త కేసు అని ఆరోపించారు. ఆ కేసులో ఒక్క పైసా అవినీతి కూడా జరగలేదన్నారు. ఏసీబీ కేసు నమోదు చేయగానే ఈడీ నోటీసు ఇచ్చింది.. దీని వెనుక రాజకీయ దురుద్దేశం ఉందని పేర్కొన్నారు. బేషరతుగా వరంగల్ రైతు డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. లక్షన్నర కోట్లు అప్పులు చేసి కొంత మంత్రులు దోచుకుని, ఢిల్లీకి కప్పం కట్టారని కేఏ పాల్ ఆరోపించారు. త్వరలో రైతులకు ప్రభుత్వం చేసింది నష్టాన్ని ఇంటింటికి తీసుకెళ్తామని తెలిపారు. ఇతర పార్టీల వారు ఏమైనా నగదు, గిఫ్ట్ లు ఇస్తే తీసుకోండి ఓటు మాత్రం తమ పార్టీకే వేయండని కేఏ పాల్ కోరారు. ప్రజాశాంతి పార్టీ బడుగు, బలహీన వర్గాలకు చెందిన పార్టీ అని కేఏ పాల్ తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఊడిపోయే ముక్కు లాంటి పదవి ఎప్పుడు ఊడిపోతుందో తెలియదని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డికి తానంటే చాలా ఇష్టమని.. ఆయనను ఐదు సార్లు కలిశానని చెప్పారు. సీఎంగా రేవంత్ రెడ్డి లక్ష కోట్లు అప్పు చేశాడు.. ఇంకో లక్ష కోట్లు అప్పు చేస్తాడని అన్నారు. తాను అధికారంలోకి వస్తే లక్ష కోట్లు తీసుకుని వస్తానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ వ్యవస్థను పాడు చేయడానికి చంద్రబాబు తీసుకుని వచ్చాడు.. వర్గీకరణ కోసం మాలలు, మాదిగలు కొట్టుకుంటున్నారని కేఏ పాల్ తెలిపారు.

## ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కానిస్టిట్యూషన్ క్లబ్

**ప్రజానావ, హైదరాబాద్:** ఆదర్శనగర్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో కానిస్టిట్యూషన్ క్లబ్ నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దేశరాజధాని ఢిల్లీ తరహాలో దీనిని నిర్మించబోతున్నారు. దీంతో ప్రస్తుతం ఇక్కడ నివాసం ఉంటున్న ప్రజాప్రతినిధులకు తెలంగాణ అసెంబ్లీ అధికారులు నోటీసులు ఇచ్చారు. క్వార్టర్స్ ఖాళీ చేయాలంటూ నోటీసులు జారీ చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యేలకు హైదర్‌గూడలోని కొత్త క్వార్టర్స్ కేటాయిస్తామని అధికారులు వెల్లడించారు. ఇప్పుడున్న క్వార్టర్స్ ప్రాంతంలో కాన్‌స్టిట్యూషనల్ క్లబ్ నిర్మించబోతున్నట్లు, అందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీ అంజనీ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సహా అన్ని క్వార్టర్స్‌కు నోటీసులు ఇచ్చారు. ఎమ్మెల్యేలు, ఎంపీలతోపాటు క్వార్టర్స్‌లో ఉన్న పలు షాపులకు సైతం అధికారులు నోటీసులు జారీ చేశారు. ఇక్కడి క్వార్టర్లు కూడా చాలా పాతపడ్డాయి.

# పోలవరంతో భద్రాచాలనికి ముప్పు

మొదటి పేజీ తరువాయి

నియమించాలన్నారు. భద్రాచలం ఆలయానికి ముప్పు ఏర్పడే అవకాశాలపైనా ఈ బృందం అధ్యయనం చేయనుంది. 2022లో వచ్చిన వరదల వల్ల భద్రాచలం ముంపునకు గురైందని, 27 లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చిందని అధికారులు సీఎం దృష్టికి తసుకెళ్లారు. ఏపీ ప్రభుత్వం కొత్తగా బనకచర్ల ప్రాజెక్టు చేపడుతోందని.. ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు వివరించారు. తెలంగాణ అభ్యంతరాలను ఏపీ సీఎస్‌కు తెలపాలని, అవసరమైతే గోదావరి బోర్డు, కేంద్ర జలశక్తిశాఖకు లేఖలు రాయాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ)



ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు సీఎం కీలక ఆదేశాలు ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీంతో నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారు. నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయాలని తెలిపారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో కో ఆర్డినేషన్ కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్ట్ పైన ఇటీవల ఏపీ ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని తెలిపారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు సీఎంకు తెలియజేశారు.

## పావురాలతో బెట్టింగ్

### ముగ్గురు వ్యక్తులపై పోలీసుల కేసు

**ప్రజానావ, వికారాబాద్:** వికారాబాద్ జిల్లా పరిగిలో ఉదయం పావురాలను ఎగురవేస్తుండగా పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటనలో ముగ్గురు వ్యక్తులపై పరిగి పోలీసులు కేసు నమోదు చేశారు. గేమింగ్ యాక్ట్ బర్డ్స్ క్రుయాల్టీ యాక్ట్ లా కింద కేసు నమోదు చేశారు. 100 కిలోమీటర్లు ప్రైజ్ మనీ.. తర్వాత 200 కిలో మీటర్ల ప్రైస్ మనీ.. తర్వాత 300 కిలోమీటర్ల ప్రైస్ మనీ ఇలా బెట్టింగులకు పాల్పడుతున్నారు. పరిగి నుంచి సత్యసాయి జిల్లా గోరంట్ల గ్రామానికి సరిగ్గా 300 కిలోమీటర్లు ఉండడంతో.. ఈ పందెంలో పరిగి పట్టణాన్ని ఎంచుకొని ఇక్కడి నుంచి 300 పావురాలను వదలాలని చెప్పడంతో ముందుగా రెండు బాక్సులలోని 30 పావురాలను ఇద్దరు వ్యక్తులు విచారణలో వదిలినట్లు పోలీసులు తెలిపారు. మిగతా 250 పావురాలు బాక్సులలో ఉన్నాయని పోలీసులు చెప్పారు. కాగా.. ఇద్దరు వ్యక్తులను కోర్టులో హాజరు పరుస్తున్నట్లు.. పావురాలను వదిలే విషయం కోర్టు నిర్ణయిస్తుందని సీఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. 40 పావురాలను ఆకాశంలోకి వదిలి పందెం పెట్టుకున్న వ్యక్తులను స్థానికులు నిలదీయగా బండారం బయటపడింది. ముందు పావురాలకు ట్రైనింగ్ ఇస్తున్నామని బుకాయించగా.. పోలీసులకు సమాచారం ఇవ్వొద్దంటూ స్థానికులతో బేరసారాలు జరిపారు. అనుమానం వచ్చి స్థానికులు సమాచారం ఇచ్చారు. దీంతో రంగలోకి దిగిన పోలీసుల బెట్టింగ్ రాయుళ్లను అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో పావురాల బెట్టింగ్ విషయం వెలుగులోకి వచ్చింది. పావురాల బాక్సులపై కోడ్ నంబర్లు.. పావురాల కాళ్లకు కోడ్ నెంబర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.



## ప్రతి సోమవారం వినతుల స్వీకరణ

**ప్రజానావ, ఖైరతాబాద్:** ఇకపై ప్రతి సోమవారం నగర ప్రజల నుంచి ఫిర్యాదులు, సలహాలు స్వీకరించాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. బుద్ధభవన్‌లోని హైడ్రా కార్యాలయంలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు, తిరిగి 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదు చేసే ముందు పూర్తి ఆధారాలు, వివరాలతో రావాలని రంగనాథ్ సూచించారు. ఈ విషయంలో ఏవైనా సందేహాలుంటే 040-29565758, 040-29560596 నంబర్లను సంప్రదించాలన్నారు. ప్రాధాన్యతా క్రమంలో సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని రంగనాథ్ వెల్లడించారు. ప్రభుత్వ పార్కులు, స్థలాలు, చెరువులకు సంబంధించి ఆక్రమణల పై నేరుగా ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించనున్నారు. ప్రతి సోమవారం ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు ప్రజావాణి నిర్వాహించనున్నారు. ప్రజావాణిలో ఫిర్యాదుకు సంబంధిత ఆధారాలతో రావాలని హైడ్రా కమిషనర్ సూచించింది. మొదటగా వచ్చిన 50 మంది ఫిర్యాదుదారులకు టోకెన్స్ ఇచ్చి.. టోకెన్ ప్రకారం ఫిర్యాదులు స్వీకరిస్తామని కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ఇకపోతే హైదరాబాద్ మాదాపూర్‌లోని అయ్యప్ప సొసైటీలో అక్రమ నిర్మాణంపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ కన్నెర్ర జేశారు. జీహెచ్ఎంసీ నోటీసులు, హైకోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా అయ్యప్ప సొసైటీలోని వంద అడుగుల రోడ్డును ఆనుకొని 5 అంతస్తుల భవనాన్ని అక్రమంగా నిర్మిస్తున్నారంటూ హైడ్రాకు స్థానికులు ఫిర్యాదు చేశారు. దీంతో రంగనాథ్ అక్కడికి వెళ్లి పరిశీలించగా.. 684 గజాల స్థలంలో సెల్లార్, గ్రౌండ్ ఫ్లోర్‌తో పాటు 5 అంతస్తుల్లో భవనం నిర్మాణంలో ఉంది. జీహెచ్ఎంసీ చందానగర్ సర్కిల్ అధికారులు ఇచ్చిన షోకాజు నోటీసులతో పాటు హైకోర్టు ఉత్తర్వులను పరిశీలించారు. అక్రమ కట్టడమని హైకోర్టు నిర్ధరించాక కూడా కోర్టు ఉత్తర్వులను పట్టించుకోకుండా భవనాన్ని నిర్మించడాన్ని హైడ్రా కమిషనర్ తీవ్రంగా పరిగణించారు. పూర్తి వివరాలు పరిశీలించాక ఆ భవనంపై చర్యలు తీసుకుంటామని రంగనాథ్ స్పష్టం చేశారు. హైకోర్టు ఆర్డర్ ఆధారంగా గతేడాది మార్చిలో బిల్డింగ్ కొంతభాగాన్ని జీహెచ్ఎంసీ కూల్చేసింది. ఇవేవీ పట్టించుకోకుండా కొనసాగుతున్న ఈ బిల్డింగ్‌ను కూల్చేయాలని హైడ్రా నిర్ణయం తీసుకుంది.

## ప్రభుత్వాన్ని కూల్చేందుకు కుట్రలు

### ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు

**ప్రజానావ, హైదరాబాద్:** ప్రభుత్వాన్ని కూల్చే కుట్రలు బిఆర్ఎస్ చేసిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. వీరి విషయంలో సిఎం రేవంత్ ఉదారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తానైతే క్షమించే వాడిని కాదన్నారు. ల్గ÷తు భరోసా పథకం ప్రారంభించడంలో తమ ప్రభుత్వం నిబద్ధత చూపుతుంటే, కేటీఆర్ తన స్థాయిని దిగజార్చి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మండిపడ్డారు. కేసీఆర్, కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి విషయంలో సీఎం రేవంత్ రెడ్డి సౌమ్యంగా వ్యవహరిస్తున్నారని, ఆ స్థానంలో తాను ఉంటే వారిని క్షమించేవాడిని కాదని ఘాటుగా వ్యాఖ్యానించారు. తెలంగాణ రాజకీయ వ్యవస్థలో బీఆర్ఎస్ కుట్రలు జరిగినట్లు కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. ప్రతిపక్షాలను కూలగొట్టి, అధికారాన్ని సుస్థిరం చేసుకోవడంలో బీఆర్ఎస్ మాస్టర్ ప్లాన్ అమలు చేసినట్లు ఆరోపించారు. తన ప్రభుత్వానికి పచ్చ జెండా చూపిన ప్రజలు ఇప్పుడు ఆ కుట్రలపై ప్రశ్నిస్తారని రాజగోపాల్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ సంచలన వ్యాఖ్యలు ప్రస్తుతం రాష్ట్ర రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలు, ముఖ్యంగా కేసీఆర్, కేటీఆర్ పై చేసిన ఈ ఆరోపణలకు ప్రతిస్పందన ఎలా ఉంటుందనేది చూడాల్సి ఉంది. తెలంగాణ రాజకీయాల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో తమ ప్రభుత్వం కక్షసాధింపుల రాజకీయాలకు దూరంగా ఉంటుందని స్పష్టం చేశారు. కానీ గతంలో పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పక్షపాత చర్యలకు పాల్పడి, ప్రతిపక్షాలను పూర్తిగా క్షీణింపజేసే కుట్రలకు తెరతీసిందని ఆరోపించారు. కాంగ్రెస్ నుంచి గెలిచిన ఎమ్మెల్యేలను ప్రలోభాలపాలుచేసి తమ పార్టీలోకి చేరుస్తూ ప్రజాస్వామ్య విలువలను తుంగతీసిందని విమర్శించారు. కేసీఆర్ కుటుంబం, బీఆర్ఎస్ నేతలు తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకున్నారని, వారికి ప్రజలు సమాధానం చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న కాలంలో బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్‌తోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన మంత్రి జగదీశ్వర్ రెడ్డి జైలు పాలవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## తెలుగు అంతరించే ప్రమాదం



**ప్రజానావ, హైదరాబాద్:** మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలోనే విద్య ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో రెండో రోజు ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభలు జరిగాయి. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడారు. కేంద్ర తెచ్చిన కొత్త విద్యా విధానాన్ని రాష్ట్రాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో జరగాలని డిమాండ్ చేశారు. సినిమాల పేర్లు కూడా తెలుగులోనే ఉండాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. తెలుగు సమాఖ్య మహాసభలకు హాజరైన కేంద్రమంత్రి కిషన్ రెడ్డిని నిర్వహకులు సన్మానించారు. మాట్లాడటం, రాయడం ద్వారానే భాషను పరిరక్షించగలమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఈ సందర్భంగా అన్నారు. పిల్లలతో రోజూ బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డిజిటల్ విభాగంలో తెలుగు భాష క్రోడీకరించి భావితరాలకు అందించాలన్నారు. డిజిటల్ రంగంలో మాతృ భాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని పేర్కొన్నారు. 'వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయి. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలన్నారు. బోధనా భాషగా ప్రాచుర్యంలోకి తేవాలి. పాలన, అధికార వ్యవహారాలు తెలుగులో జరగాలి. కొత్త సాంకేతికత, కార్యక్రమాలను మాతృభాషలోనే చేపట్టాలి. వాడుక భాషలో 30 శాతమే తెలుగు ఉంది. 70 శాతం ఆంగ్ల పదాలే ఉన్నాయి. మనకు తెలియకుండానే తెలుగు భాష కనుమరుగయ్యే పరిస్థితి కనినిస్తోందని అన్నారు. ప్రాథమిక స్థాయి వరకు మాతృభాషలో విద్య ఉండాలి. కేంద్రం తెచ్చిన కొత్త విధానాన్ని అమలు చేయాలి. ప్రాంతీయ భాష పరిరక్షణకు పెద్దల సహకారం కావాలి. కోర్టుల్లో వాదనలు, ప్రతివాదనలు తెలుగులో ఉండాలి. కోర్టు తీర్పులు, సినిమాల పేర్లు తెలుగులో ఉండాలని కిషన్ రెడ్డి అన్నారు.

## ప్రీమియర్ ఎక్స్‌క్లూజివ్ పరిశ్రమలో పేలుడు

- ఒకరి మృతి..మరొకరి పరిస్థితి విషమం
- మృతుడు బచ్చన్నపేటకు చెందిన కనకయ్యగా గుర్తింపు
- ఘటనాస్థలిని సందర్శించిన విప్



**ప్రజానావ,యాదగిరిగుట్ట:** యాదగిరిగుట్ట మండలంలోని ఓ పరిశ్రమలో పేలుడు సంభవించి ఒకరు మృతి చెందారు. పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్‌క్లూజివ్ పరిశ్రమలో ఈ పేలుడు చోటుచేసుకుంది. ఈ ఘటనలో జనగామ జిల్లా బచ్చన్నపేటకు చెందిన కనకయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. మరో ఏడుగురు కార్మికులకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిలో యాదగిరిగుట్ట మండలం రామాజీపేట గ్రామానికి చెందిన మొగిలిపాక ప్రకాష్ పరిస్థితి విషమంగా ఉంది. దీంతో ఆయన్ను భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం సికింద్రాబాద్‌లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. భారీ శబ్దంతో పేలుడు సంభవించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. యాజమాన్యం ఎమర్జెన్సీ సైరన్‌తో కార్మికులను అప్రమత్తం చేసింది. పలువురు క్షతగాత్రులను హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆసుప్రతులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనాస్థలాన్ని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పరిశీలించారు. ప్రమాదం గురించి పోలీసులను అడిగి తెలుసుకున్నారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం మాట్లాడుతూ ప్రమాదాలు జరుగుతున్నా యాజమాన్యం చర్యలు చేపట్టడం లేదని మండిపడ్డారు. గత మూడేళ్ల వ్యవధిలో ఐదుగురు కార్మికులు చనిపోయారని.. కార్మికుల ప్రాణాలు పణంగా పెట్టి కంపెనీలు ధనార్జన చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెయ్యి మంది ఉద్యోగులు ఉన్న కంపెనీలో అంబులెన్స్ కూడా లేదన్నారు. ప్రమాదాల నివారణపై యాజమాన్యంతో చర్చిస్తామని చెప్పారు. ఘటనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# మహిళల ఆర్థిక బలోపేతానికి కృషి

## వ్యాపారాలకు వీలుగా వడ్డీలేని రుణాలు

### మంత్రి సీతక్క వెల్లడి



**ప్రజానావ, రంగారెడ్డి:** సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలని నిశ్చ యించుకున్నారని మంత్రి సీతక్క తెలిపారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తర్వాత మహిళల అభ్యున్నతికి ఆలోచిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డిదేనని అన్నారు. మహిళా సంఘాలకు 19 రకాల వ్యాపారాలు చేసుకోవడానికి వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారని మంత్రి సీతక్క పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో మంత్రి సీతక్క పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రూ.35 కోట్లతో పలు రోడ్లు, కమ్యూనిటీ హాల్స్ శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. మహిళ సాధికరితకు రూ.80 కోట్ల నిధులు మంజూరు చే శారు. మంత్రి వెంట స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఉన్నారు. అనం తరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. మహిళలు ఎదుగు తుంటే బీఆర్ఎస్ నాయకులు కళ్ళలో నిప్పులు పోసుకుం టున్నారని దుయ్యబట్టారు. ఒక్క చీర ఇచ్చి వందల సార్లు చెప్పుకున్న ఘనత బీఆర్ఎస్ పార్టీ నాయకులది అని ఆరోపించారు. రైతులకు 21 వేల కోట్లు రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని తెలిపారు. సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వంలో గుట్టలకు, రోడ్లకు రైతు బంధు ఇచ్చారు.. బీఆర్ఎస్ చేసిన అప్పుల వల్ల ప్రభుత్వం పై 24 వేల కోట్లు భారం పడిందని అన్నారు. మరోవైపు.. కొన్ని యూట్యూబ్ ఛానెల్స్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలపై బురద జల్లుతున్నరన్నారు. మహిళలు తలుచుకుంటే ఇంటినే కాదు, సమాజాన్ని, దేశాన్ని సైతం ఏలగలరని మంత్రి సీతక్క తెలిపారు.

# ప్రపంచానికి వ్యాక్సిన్ అందించగలిగాం

## భారత్ బయోటెక్ కో-ఫౌండర్ సుచిత్ర ఎల్ల

**ప్రజానావ, హైదరాబాద్:** కరోనా సమయంలో వ్యాక్సిన్ అందించగలిగే స్థాయికి మనం చేరుకున్నామని భారత్ బయోటెక్ కో–ఫౌండర్ సుచిత్ర ఎల్ల అన్నారు. వసుధైక కుటుంబంతోనే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని, అందుకే విజయాలు సాధించగలుగుతున్నామని పేర్కొన్నారు. విజయానికి షార్ట్ కట్స్ ఉండవని.. కష్టపడితేనే ఫలితాలు ఉంటాయని అన్నారు. ప్రపంచ తెలుగు సమాఖ్య 12వ ద్వైవార్షిక మహాసభలు హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ వేదికగా వైభవంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సుచిత్ర ఎల్ల మాట్లాడారు. 'నిన్నటి మహాసభలో సీఎం చంద్రబాబు మా గురించి ప్రస్తావించారు. ఆయన పిలుపుతోనే 1997లో యూఎస్ నుంచి హైదరాబాద్‌కు వచ్చాం. సాంకేతికత అప్పుడప్పుడే పరిచయం అవుతున్న కొత్తలో బయోటెక్ రంగంలోకి ప్రవేశించాం. భారత్‌లో 1990లో జనాభాకు తగ్గ వ్యాక్సిన్‌లు అందుబాటులో లేవు. అలాంటి సమయంలో సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతో జీనోమ్ వ్యాలీలో వేసిన బీజంతో.. ప్రపంచానికి వ్యాక్సిన్‌లు అందిస్తున్నాం. వ్యాక్సిన్ మనం దిగుమతి చేసుకునే అవసరం లేకుండా.. ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. హైదరాబాద్ నుంచి ఎక్కువ శాతం వ్యాక్సిన్‌లు పంపుతున్నాం. అంతర్జాతీయ పేరెన్నికగల పరిశ్రమలు హైదరాబాద్‌లోనే ఉ న్నాయి. ప్రపంచానికి వ్యాక్సిన్ పంపే స్థాయిలో మనం ఉండాలని ప్రధాని మోదీ చెప్పారు. గత ఐదేళ్లలో ఆ లక్ష్యాన్ని చేరుకున్నాం. కరోనా సమయంలో 90 దేశాలకు కొవిడ్ వ్యాక్సిన్ ఇవ్వగలిగాం. కేంద్ర ప్రభుత్వం సహకారంతో పరిశ్రమలు, పారిశ్రామికవేత్తలు రాణిస్తున్నారు. దేశంలో మిగిలిన రంగాలతో పాటు బయోటెక్నాలజీలోనూ అగ్రగామిగా ఉన్నాం. యువత, భవిష్యత్ తరాల వారు ఏఐను అందిపుచ్చుకోవాలి. తెలుగు మహాసభలు నిర్వహించడం, పాల్గొనడం పండగలానే అనిపిస్తోంది' అని సుచిత్ర ఎల్ల అన్నారు.



# చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి

## ఫ్లూ లక్షణాలు ఉంటే మాస్క్ ధరించాల్సిందే

**ప్రజానావ, హైదరాబాద్ :** చైనాలో హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఫ్లూ లక్షణాలు ఉన్నవారు మాస్క్ ధరించాలని వైద్యారోగ్య శాఖ సూచించింది. ఇప్పటివరకు రాష్ట్రంలో హెచ్ఎంపీవీ వైరస్ కేసులు నమోదు కాలేదని వైద్యారోగ్య శాఖ తెలిపింది. జలుబు, దగ్గు లక్షణాలు ఉన్నవారు సమూహాలకు దూరంగా ఉండాలని సూచించింది. హెచ్ఎంపీవీ వైరస్ లక్షణాలు కూడా ఫ్లూ, ఇతర శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల మాదిరిగానే ఉంటాయని వైద్య నిపుణులు వెల్లడించారు. దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడగా అనిపించడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటివి కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియాకు దారితీయవచ్చు. వ్యాధి లక్షణాలు బయటకు కనిపించడానికి మూడు నుంచి ఆరు రోజులు పడుతుంది. అమెరికాకు చెందిన సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (అఆఅ) ప్రకారం.. చిన్నారులు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి కలిగిన వ్యక్తులు దీనిబారిన పడే అవకాశాలు ఎక్కువ.

# వ్యవసాయ భూములకే రైతుభరోసా




**ప్రజానావ, ఖైరతాబాద్:** తెలంగాణలో జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం' అమలు కానుంది. రైతు భరోసా కింది వ్యవసాయ భూములు ఎకరాకు ఏటా 12వేలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో వ్యవ సాయేతర భూములను మినహా యించారు. రాళ్లు, రప్ప లు, కొండలు, రోడ్లో పోయిన భేములు, క్రషర్లు నిర్వహిస్తు నన భూములు, ప్రభుత్వం సేకరించిన భూములు ఉ న్నాయి. కేబినేట్ సమావేశంలో తీసుకున్న ఈ కీలక నిర్ణయాన్ని రేవంత్‌రెడ్డి స్వయంగా ప్రకటించారు. గత ప్రభుత్వ నిర్ణయాలు సమీక్షించుకుంటే పోతే కెసిఆర్ కుటుంబం వెయ్యేళ్లు జైలులో మగ్గాల్సి ఉంటుందని అన్నా రు. అందువల్ల గతంలో జరిగిన తప్పిదాల జోలికి పోకుం డా ఇప్పుడు స్పష్టమైన విధానంతో ముందుకు వెళు తున్నామని కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రి వర్గ నిర్ణయాలను సీఎం వివరించారు. రాజ్యాంగం అమ ల్లోకి వచ్చిన జనవరి 26నుంచి దీనిని అమలు చేస్తామని, రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్నందున ఈ నిర్ణయం తీసుకున్నామని అన్నారు. 'తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి నూతన సంవత్సరంలో మంచి జరగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రైతు భరోసా కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా ఇస్తాం. ప్రతి ఎకరాకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. భూమిలేని వ్యవసాయ కుటుంబాలకు ఏడాదికి రూ.12 వేలు ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఈ పథకానికి 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' అని నామకరణం చేశాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలు అమలు చేస్తాం' అని సీఎం ప్రకటించా రు. రాష్ట్రంలో వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా పథకం వర్తింప జేస్తామని స్పష్టం చేశారు. ఇందులో అనుమానాలకు తావులేదన్నారు. ఇదే సందర్భం లో సాగు చేయని భూములకు రైతు భరోసా ఇవ్వమని కూడా స్పష్టం చేశారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన జనవరి 26వ తేదీ నుండి ఈ పథకం అమలు చేస్తామని ప్రకటించారు. సీఎం అధ్యక్షతన సచివాలయంలో –తెలంగాణ కేబినెట్ భేటీ అయ్యింది. సమావేశంలో రైతు భరోసా విధివిధానాలకు సంబంధించి కేబినెట్ సబ్ కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రి మండలి సుధీర్ఘ చర్చించింది. దీనితో పాటు పలు కీలక నిర్ణయాలకు మంత్ర మండలి ఆమోదం తెలిపింది. కేబినెట్ నిర్ణయాలను సీఎం రేవంత్ రెడ్డి మీడియాకు వెల్లడించారు. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరానికి ఏటా రూ.12 వేలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. భూమి లేకున్న రైతు భరోసా ఇస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు. భూమిలేని కుటుంబాలకు ఏడాదికి రూ.12వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరిట భూమిలేని కుటుంబాలకు సాయం అందజేస్తున్నట్లు ప్రకటించారు. కొత్త రేషన్ కార్డులు అందజేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. రూ. 10 వేల నుంచి రూ. 12 వేలకు రైతు భరోసా పెంచి ఇస్తున్నట్లు తెలిపారు. జనవరి 26 నుంచి కొత్త పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యవసాయ యోగ్యం కాని భూములకు రైతు భరోసా ఇవ్వమని తేల్చిచెప్పారు. గుట్టలు, రోడ్లు, రియల్ ఎస్టేట్ వెంచర్లకు రైతు భరోసా ఇవ్వమని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు. ఫిబ్రవరి నుంచి సన్నబియ్యానికి కేబినెట్ ఆమోదించింది. టూరిజం పాలసీకి తెలంగాణ కేబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఆంక్షలు లేని రైతు భరోసాకు ఆమోదం తెలిపింది. సంక్రాంతి కానుకగా రైతు భరోసా అమలు చేస్తున్నట్లు స్పష్టం చేసింది. పంచాయతీరాజ్‌లో 508 కారుణ్య నియామకాలు చేపడుతున్నట్లు తెలిపింది. కొత్త గ్రామ పంచాయతీలకు కేబినెట్ ఆమోదించింది.

# కేసీఆర్ రోజులు మళ్లీ వస్తాయి

## చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలకలో ఓడిపోయాం

### ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయంగా మారింది

### సిఎం చేతకాని తనం బయపడుతోంది

### బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ వ్యాఖ్యలు




**ప్రజానావ, హైదరాబాద్ :** కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్ళీ వస్తాయని ..బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి.. పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు. బీఆర్ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షల కోట్లు తాము అప్పులు చేస్తే, ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు. తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నం చేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు. ఈ సంవత్సరంలో బీఆర్ఎస్ సభ్యత్వ నమోదు చేసి కమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అర గ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండు లక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పానని కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్‌కు పరిపాలన చాతనవడం లేదు.. సాతగాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తీవ్ర స్థాయిలో దుయ్యబట్టారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు రెగ్యులేషన్ కోసం ఎదురు చూస్తున్నారు.. నాలుగు లక్షల పెళ్ళిలు అయ్యాయి గానీ కళ్యాణలక్ష్మీ ఇవ్వలేదని ఆరోపించారు. 7500 రైతుబంధు కాదు.. 75 పైసలు ఇవ్వలేదని తెలిపారు. రైతు ప్రమాణపత్రం కేసీఆర్ హయంలో అడుగలేదు.. రైతుబంధు ఇచ్చామని కేటీఆర్ చెప్పారు. 12 ధఫాలలో రూ. 80వేల కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. రైతులని బదనం చేసే కుట్ర జరుగుతుంది.. రైతులని దొంగలాగా చిత్రికరించే కుట్ర జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగం, ఐటీ ఉంటే రైతు బంధు కట్ అంటున్నాడని.. సీఎం అంటే కట్టింగ్ సీఎం అయ్యారని విమర్శించారు. మరోవైపు.. కాళేశ్వరంని బదనం చేశారు.. మేడిగడ్డకి పర్రె పడడం కాదు.. రేవంత్ రెడ్డి బుర్రకి పర్రె పడ్డదని దుయ్యబట్టారు. కాళేశ్వరం పగుళ్ళు కాంగ్రెస్ కుట్రనేనని తెలిపారు. కోటిన్నర ఎకరాలకి నీళ్ళు ఇవ్వాల్సి వస్తుంది కాబట్టే కాళేశ్వరంని బాగు చేయడం లేదని కేటీఆర్ పేర్కొన్నారు.

## రేవంత్‌రెడ్డి చెంపలేసుకొని క్షమాపణ చెప్పాలి

**ప్రజానావ, హైదరాబాద్:** అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన రేవంత్‌రెడ్డి లాంటి వారికి కాళేశ్వరం ప్రాజెక్టు గురించి ఏం తెలుసునని, కాళేశ్వరం గురించి అవాక్కులు, చవాక్కులు మాట్లాడినందుకు తెలంగాణ ప్రజలకు చెంపలేసుకొని క్షమాపణలు చెప్పాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరానికి మల్లన్నసాగర్ నుంచి 20 టీఎంసీల నీటి తరలింపునకు జలమండలి ఆమోదం తెలిపింది. ఈ ఆమోదంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంత విషం చిమ్మినా.. తెలంగాణ దాహం తీరుస్తోంది మన కాళేశ్వరం అని కేటీఆర్ పేర్కొన్నారు. మల్లన్నసాగర్ వద్దని నిరాహార దీక్షలు మీరు చేసినా నేడు మహనగర దాహార్తి తీరుస్తున్న వరప్రదాయిని మల్లన్నసాగర్ అని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టు పనికి రాదని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసినా.. తెలంగాణను సస్యశ్యామలం చేసింది కాళేశ్వరం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఇప్పుడైనా చెంపలేసుకొని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పు అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచించారు. కాళేశ్వరం కూలిపోయిందని కాకమ్మ కథలు చెప్పావు. లక్ష కోట్ల నష్టం వాటిల్లిందని అబద్ధపు ప్రచారాలు చేశావు.. అధికారం కోసం కాళేశ్వరాన్ని నిందించినా.. నేడు ప్రజల దాహార్తి తీర్చే ఏకైక అస్త్రం కాళేశ్వరం అయిందని కేటీఆర్ స్పష్టం చేశారు.

# తరగతి గదిలో ఒంటరి బాలికపై టీచర్ లైంగికదాడి

**ముంబై:** ముంబైలో దారుణం జరిగింది. విద్యార్థులను క్రమశిక్షణలో పెట్టాల్సిన గురువులే అకృత్యాలకు తెగబడుతున్నారు. స్కూల్‌లో ఒంటరిగా ఉన్న 12 ఏళ్ల బాలికపై పీటీ టీచర్ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. డిసెంబర్ 27న జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బాలికను బెదిరించడంతో ఇన్ని రోజులకు బయటపడింది. ముంబైలోని దాదర్ పాఠశాల గదిలో బాలిక ఒంటరిగా ఉంది. దీన్ని గమనించిన పీటీ టీచర్(38).. గది తలుపువేసి కౌగిలించకున్నాడు. అనంతరం ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డాడు. ఎవరికీ చెప్పొద్దని హెచ్చరించాడు. అయితే బాలిక భయంతో ఎవరికీ చెప్పలేదు. అయితే స్నేహితురాలికి తెలియజేయగా.. ఆమె క్లాస్ టీచర్‌కు సమాచారం ఇచ్చింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడితో కలిసి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి శుక్రవారం నిందితుడైన ఉపాధ్యాయుడిని అరెస్ట్ చేశారు. అమ్మాయి తరగతి గదిలో ఒంటరిగా ఉన్నప్పుడు చూసి.. పీటీ టీచర్ అత్యాచారం చేసినట్లుగా సీసీ కెమెరాలో రికార్డ్ అయింది. ఇదిలా ఉంటే పీటీ టీచర్ ఏడేళ్లుగా స్కూల్‌లో పని చేస్తున్నాడు. ఇలాంటి అకృత్యాలకు ఇంకెన్ని పాల్పడ్డోడన్న విషయంపై పోలీసులు ఆరా తీస్తున్నారు. గతంలో ఇతర బాలికలను కూడా వేధించిన సందర్భాలు ఉన్నాయేమోని పరిశీలిస్తున్నారు. నిందితుడిని కస్టడీ కోరతామని పోలీసులు తెలిపారు.



# ఎదురుదాడి రాజకీయాలు!

తెలంగాణలో అధికారం కోల్పోయిన బిఆర్ఎస్‌కు ఇప్పుడు ఎదురుదాడి రాజకీయాలు తప్ప మరోటి కానరావడం లేదు. ఎపిలో కూడా జగన్ ఇదే తరహాలో విమర్శలకు దిగుతున్నారు. అధికారం కోల్పోయిన జగన్, కెసిఆర్ ఇద్దరు కూడా ఇప్పుడు తమ అవినీతి బయటపడకుండా, కేసులు ముందుకు రాకుండా తంటాలు పడుతున్నారు. అయితే ఇవేవీ ఆగే సూచనలు కనిపించడం లేదు. ఈ లోపు ఈ ఫార్ములా కార్ రేస్ కేటిఆర్‌కు ఉచ్చు బిగిస్తోంది. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణను అప్పులకుప్పగా చేసి పోయారు. అప్పులకు వడ్డీలు కట్టుకునే దుస్థితి ఇప్పుడు కాంగంరెస్‌కు చుట్టుకుంది. రైతుబంధు పేరుతో వేలకోట్లు దోచిపెట్టారు. ధరణి పేరుతో భూములన్నీ మాయం చేశారు. కాళేశ్వరంతో ప్రజాధనం వృధా చేశారు. ఇవన్నీ కూడా కళ్ల ముందు కనిపిస్తున్నాయి. కానీ ఇప్పుడు వాటిని వదిలి ఎదురుదాడి చేయడం, విమర్శలు చేయడం అలవాటుగా చేసుకున్నారు. బిసిల గురించి కవిత తదితరులంతా గగ్గోలు పెడుతున్న తీరు ప్రజల్లో అసహ్యం కలిగిస్తోంది. పదేళ్ల పాలనలో సర్వ వ్యవస్థలను భ్రష్టు పట్టించిన బిఆర్ఎస్ కుటుంబం ఇప్పుడు నీతి వాక్యాలు వల్లిస్తోంది. హాస్టళ్ల గురించి మాట్లాడు తున్నారు. హాస్టళ్లు బాగు చేసివుంటే ఇప్పుడే ఎందుకు సమస్యలు వచ్చి పడ్డాయో బిఆర్ఎస్ నేతలు చెప్పాలి. ప్రాజెక్టులను పూర్తి చేస్తే నీటి సమస్యలు ఎందుకు వస్తున్నాయో కెసిఆర్ కుటుంబం చెప్పాలి. ఇప్పటికే పార్టీలో ఉన్న అనేకమంది నేతలు ఇక లాభం లేదని పక్కచూపులు చూస్తున్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో ప్రభుత్వానికి కూడా పెద్దగా కార్యక్రమాలు చేపట్టే వీలు లేకుండా పోయింది. అసెంబ్లీలో కెటిఆర్, హరీష్ రావులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడి పరువు పోగొట్టుకుంటున్నారు. గతంలో విపక్ష కాంగ్రెస్‌కు అసలు మాట్లాడే అవకాశం ఇవ్వలేదన్నది మరచి పోయారు. ఇకపోతే ఇప్పుడు బిఆర్ఎస్‌ను బొందపెట్టడమే లక్ష్యంగ కాంగ్రెస్ బిజెపిలు పావులు కదుపుతున్నాయి. ఎందుకంటే ఇప్పటికే అనేకమంది బిఆర్ఎస్‌ను వీడి అధికార కాంగ్రెస్‌లో చేరుతున్నారు. ఎమ్మెల్యేలు కొందరు జారుకున్నారు. కెసిఆర్ కుటుంబ అవినీతిపై చర్చిస్తున్నారు. ఈ కార్ రేసింగ్‌లో ఇడి విచారణను కెటిఆర్ ఎదుర్కోవాల్సి ఉంది. అధికారంలో లేకున్నా ఎపిలో విపక్షంగా టిడిపి ఉన్నా బలంగా నిలబడి తిరిగి అధికారం దక్కించుకుంది. పదేళ్లు అధికారంలో ఉన్నా కుటుంబ పాలన వల్ల బిఆర్ఎస్ అధికారం కోల్పోయింది. అనేక అక్రమాలను మూటకట్టుకుంది. అవే ఇప్పుడు యమపాశాలై వెన్నాడుతున్నాయి. ఓటమి తరవాత ఇక్కడ బిఆర్ఎస్, ఎపిలో వైసిపి ఒకే తరహా డ్రామాలు ఆడుతున్నాయి. ఎమ్మెల్యేలను లేదా ఎంపిలను లేదా క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను చేర్చుకోవడంలో తెలంగాణలో పోటీ కేవలం కాంగ్రెస్, బిజెపిల మధ్యనే ఉంది. ఈ రెండు పార్టీలు ఆధిపత్యం లక్ష్యంగా పెట్టుకుని పోరాడుతున్నాయి. దీంతో విపక్ష బిఆర్ఎస్‌లో చేరేందుకు ఎవరు కూడా ముందుకు రావడం లేదు. పదేళ్లు అధికారంలో ఉన్న పార్టీ ఇంతగా ప్రజల్లో ఆదరణ కోల్పోవడం కేవలం బిఆర్ఎస్‌లో మాత్రమే కనిపిస్తోంది. ఈ క్రమంలో వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ అత్యధిక సర్పంచ్ సీట్లు గెలిస్తేనే.రాజకీయంగా నిలుస్తుంది. అందుకే మైండ్ గేమ్ ఆడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యంగా బీఆర్ఎస్ చతికిల బడటం, కాళేశ్వరం ప్రాజెక్టుపై జరుగుతున్న ప్రచారం, ఎమ్మెల్సీ కవిత మద్యం కుంభకోణంలో జైలుకు వెళ్లడం, ముఖ్యనేతలు అనుకున్న వారంతా కారు దిగి హస్తం పార్టీలోకో, బీజేపీ గూటికో చేరడం వంటి పరిణామాలతో గులాబీ పార్టీ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. దీంతో పార్టీ క్యాడర్లో జోష్ నింపేందుకు కేసీఆర్ రంగంలోకి దిగాలని కోరుకుంటున్నారు. అసెంబ్లీ సమావేశాల్లో కీలకంగా వ్యవహరిస్తారని అంతా అనుకున్నారు. కానీ అలాంటిదేమీ జరగలేదు. అసెంబ్లీ ద్వారా వచ్చిన అవకాశాన్ని కెసిఆర్ వదులుకున్నారు. రైతుల పార్టీ బీఆర్ఎస్ అని చెప్పేందుకు రైతుబంధు గురించి మాట్లాడుతున్నారు. కానీ అప్పనంగా ఖజానాను దోచిపెట్టి, అప్పులు చేసిన విషయాన్ని ఒపపుకోవడం లేదు. బీఆర్ఎస్ పార్టీతోనే రైతులకు లాభం జరుగుతుందని కెసిఆర్ ఎన్నికల ముందు యాత్ర ద్వారా చెప్పే ప్రయత్నం చేసినా ఫలితం దక్కలేదు. ఇప్పటికిప్పుడు బిఆర్ఎస్‌ను ప్రజలు నమ్మే పరిస్థితి లేదు. కాంగ్రెస్ పార్టీ గెలుపు అంతా సీఎం రేవంత్ రెడ్డి తన భుజాల మీద వేసుకుని 8 ఎంపి స్థానాలు గెలుచుకున్నారు. బిఆర్ఎస్‌ను పూర్తిగా దెబ్బతీసేందుకు వ్యూహాలు రచిస్తున్నారు. అందుకే కాళేశ్వరం విచారణ సాగుతోంది. ఈ కార్ రేసింగ్‌లో ఇడి కూడా రంగంలోకి దిగింది. ఈ క్రమంలో గులాబీ పార్టీని నిలుపుకునేందుకు మాజీ సీఎం ఆ పార్టీ అధినేత కేసీఆర్ రంగంలోకి దిగుతారని అనుకుంటున్నా.. ఆయన సైలెంట్‌గా ఉన్నారు. ప్రత్యర్థి పార్టీ ఎమ్మెల్యేలు తమతో టచ్‌లో ఉన్నారంటూ కాంగ్రెస్ మంత్రులు వ్యాఖ్యలు చేస్తున్నారు. త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం కూలుతుందని బిజపి, బిఆర్ఎస్‌లు ప్రచారం చేస్తున్నా అది పెద్దగా ప్రజలు పట్టించుకునే స్థియిలో లేదు. స్థానిక ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ ఉనికి కోల్పోతుందని జోస్యం చెబుతోంది. అయితే ఈ మూడు పార్టీలు తమదైన శైలిలో మానసిక యుద్ధానికి తెర లేపాయి. ఎపిలో జగన్ ప్రభుత్వంలో బియ్యం కుంభకోణం కలకలం రేపుతోంది. పేదల బియ్యాన్ని అప్పనంగా బొక్కారు. అప్పులుచేసి వ్యవస్థలను భ్రష్టు పట్టించారు. ఇలాంటి నేతల కారణంగా ఆయా రాష్ట్రాలు దివాళా తీస్తున్నాయి.

# వణికిపోతున్న ఉత్తరాది రాష్ట్రాలు

## దారుణంగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు


## ఆలస్యంగా 250 విమానాల రాకపోకలు



**న్యూఢిల్లీ:** చలి తీవ్రతకు ఉత్తర భారతం వణుకుతోంది. ఢిల్లీ సహా హర్యానా, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, బీహార్ రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు దారుణంగా పడిపోయాయి. దీంతో దట్టమైన పొగ మంచు కమ్మేసింది. పొగమంచు కారణంగా విమాన, రైలు సర్వీసులకు ఆటంకం ఏర్పడింది. దట్టమైన పొగమంచు కారణంగా ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌లో విజిబిలిజీ జీరోకు పడిపోయింది. దీంతో ఢిల్లీ ఎయిర్‌పోర్ట్‌కు రాకపోకలు సాగించే దాదాపు 250 విమానాలు ఆలస్యమయ్యాయి. 40 విమానాలను అధికారులు రద్దు చేశారు. మరికొన్నింటిని దారి మళ్లించినట్లు అధికారులు తెలిపారు. స్పైస్‌జెట్, ఇండిగో, ఎయిర్ ఇండియా సహా పలు విమానయాన సంస్థలు తమ ప్రయాణికులకు అడ్వైజరీ జారీ చేశాయి. ఇక కోల్‌కతా విమానాశ్రయంలో 40 విమాన సర్వీసులు ఆలస్యం అయ్యాయి. మరో ఐదు విమానాలను రద్దు చేసినట్లు ఫ్లైట్ మానిటరింగ్ ప్లాట్‌ఫాం ఫ్లైట్‌రాడార్ తెలిపింది. చండీగఢ్, అమృత్‌సర్, ఆగ్రా సహా ఉత్తరాదిలోని ఇతర విమానాశ్రయాల్లోనూ ఇలాంటి పరిస్థితులే నెలకొన్నాయి. ఆయా విమానాశ్రయాల్లో విజిబిలిటీ జీరోగా నమోదైంది. మరోవైపు రైలు సర్వీసులకు కూడా తీవ్ర అంతరాయం కలుగుతోంది. ప్రస్తుత సమాచారం ప్రకారం.. వివిధ ప్రాంతాల నుంచి ఢిల్లీకి వచ్చే 50కిపైగా రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. న్యూఢిల్లీ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ (22436) దాదాపు నాలుగు గంటల కంటే ఎక్కువ ఆలస్యంగా నడుస్తోంది. వారణాసి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ 14 గంటలు, మరో న్యూఢిల్లీ వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ఎనిమిది గంటల 17 నిమిషాలు, ఆనంద్ విహార్ టెర్మినల్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ ఏడు గంటలకు పైగా ఆలస్యంగా నడుస్తోంది. దట్టమైన పొగమంచు కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఢిల్లీ, నోయిడా, గురుగ్రామ్, లక్నో, ఆగ్రా, కర్నాల్, ఘజియాబాద్, అమృత్‌సర్, జైపూర్ సహా ఇతర ప్రాంతాల్లోని ప్రధాన నగరాల్లో దృశ్యమానత దారుణంగా పడిపోయింది. దీంతో వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి. పలు చోట్ల ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

# చీటింగ్ అంటేనే కాంగ్రెస్

## బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**ప్రజానావ, హైదరాబాద్:** కాంగ్రెస్ అంటేనే చీటింగ్ అని బీఆర్ఎస్ నేత ఆర్.ఎస్ ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పునాదులే మోసం మీద నిర్మించబడ్డాయని విమర్శించారు. ఈ దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అర్ధ శతాబ్దం పాటు కాంగ్రెస్ పార్టీనే పాలించిందని గుర్తు చేశారు. కానీ పేదలకు చేసిందేమీ లేదని అన్నారు. ప్రతి దినం గడిచేందుకు పేదలు ప్రభుత్వాలపై ఆధారపడుతూనే ఉన్నారన్నారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లను కూడా కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలో పాటు మైనార్టీలకు అనేక మోసపూరిత హామీలిచ్చిందని, ఈ వర్గాలను ప్రయోజకులుగా తీర్చిదిద్దలేదన్నారు. ప్రతి స్కామ్‌లో కాంగ్రెస్ హస్తం ఉంటుందని ఎద్దేవా చేశారు. అమృత్ గేట్ నుంచి కోల్ గేట్ వరకు అన్ని కుంభకోణాలే. ఈ స్కామ్‌లకు పాల్పడింది అగ్రవర్ణ ధనికులే కాదా అని ప్రశ్నించారు. కుంభకోణాలు చేసేందుకు నిరుపేదలను ఉపయోగించుకున్నారన్నారు. అంబేద్కర్, జగ్జీవన్ రామ్, బీపీ మండల్, పీవీ నరసింహారావు, వీపీ సింగ్, షెల్జా, కాకా కాల్కేకర్‌తో పాటు జస్టిస్ మురళీధర్ రావు లాంటి వారిని మోసం చేసింది కాంగ్రెస్ పార్టీనే.. ఈ జాబితాలో ఇంకా ఎంతో మంది ఉన్నారన్నారు. ఆసక్తికరమైన విషయం ఏంటంటే.. నేటి బీజేపీని సృష్టించడం వెనుకాల కాంగ్రెస్ పార్టీ నేతలే ఉన్నారని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.



## వామన అవతారంలో భద్రాద్రి రాముడు

ప్రజానావ, భద్రాచలం: భద్రాచలంలోని రాములవారి ఆయంలో వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా సీతారామచంద్ర స్వామివారు రోజుకో అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. ఐదో రోజైన శనివారం వామన అవతారంలో సీతారాములు దర్శనమిచ్చారు. మధ్యాహ్నం మహానివేదన అనంతరం తిరువీధి సేవ నిర్వహించారు. కోలాట నృత్యాలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో స్వామివారిని ఊరేగించారు. ఈ నేపథ్యంలో స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 9న గోదావరిలో తెప్పోత్సవం వైభవంగా నిర్వహించారు. జనవరి 10న వైకుంఠ ద్వారం ద్వారా సీతారామచంద్ర స్వామి దర్శనమిస్తారు. దీంతో ఈ నెల 10వ తేదీ వరకు ఆలయంలో నిత్య కల్యాణాలను అధికారులు నిలిపివేశారు. కాగా, నాలుగో రోజైన శుక్రవారం నరసింహావతారంలో రామయ్య దర్శనమిచ్చారు. తొలుత స్వామివారిని ఆలయంలో అలంకరించి ప్రత్యేక పూజలు చేసిన తర్వాత నిత్యకల్యాణ మండపానికి తీసుకొచ్చారు. అక్కడ పూజాధికాలు నిర్వహించిన అనంతరం వేద పండితులు స్వామివారికి వేద విన్నపాలు సమర్పించారు. తర్వాత మిథిలా స్టేడియానికి మేళతాళాల నడుమ ఊరేగింపుగా తీసుకొచ్చారు.

# పచ్చిరొట్ట ప్రోత్సాహానికి సాయం

## కేంద్రాన్ని కోరిన మంత్రి తుమ్మల

**ప్రజానావ, హైదరాబాద్ :** పచ్చిరొట్ట ఎరువుల ప్రోత్సాహానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. అన్ని రాష్ట్రాల వ్యవసాయశాఖ మంత్రులతో కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశానికి తెలంగాణ వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల హాజరయ్యారు. 53,617 మెట్రిక్ టన్నుల సోయా సేకరించినట్లు తుమ్మల వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ... వచ్చే ఐదేళ్లలో 4లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ విస్తరణ చేస్తున్నట్లు తెలిపారు. ఆయిల్ ఫామ్ గెలకు కనీస మద్దతు ధర ఇవ్వాలని అన్నారు. పసుపు, మిర్చి పంటకు మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రైతులకు పరిహారం చెల్లించేలా విత్తన చట్టసవరణ చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. కాగా తెలంగాణ కేబినెట్ సమావేశం శనివారం జరిగింది. సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ కేబినెట్ భేటీ అయింది. రైతుభరోసా విధివిధానాలను కేబినెట్ ఖరారు చేసింది. కొత్త రేషన్‌కార్డులు, సమగ్ర కులగణనపై భేటీలో చర్చించారు. భూమిలేని పేదలకు భృతి, సన్నబియ్యం పంపిణీపై చర్చించారు. టూరిజం, క్లీన్ అండ్ గ్రీన్ పాలసీ, సాగునీటి సంఘాల పునరుద్ధరణపై చర్చించారు.

# మహా ఘనుడు..

## డేటింగ్ యాప్ ద్వారా 700 మంది మహిళలను మోసం చేసిన యువకుడు



**న్యూఢిల్లీ:** యూపీలోని నోయిడాకు చెందిన ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న తుషార్ సింగ్ బిస్త్ అనే 23 వ్యక్తి డేటింగ్ యాప్ ద్వారా సుమారు 700 మంది మహిళలను మోసం చేశాడు. మోడల్ అని చెప్పుకుంటూ అతను ఆ మోసాలకు తెగించాడు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేసిన అతను.. గత మూడేళ్ల నుంచి ఓ కంపెనీలో టెక్నికల్ రిక్రూటర్‌గా చేస్తున్నాడు. అతని తండ్రి ఓ డ్రైవర్. తల్లి ఇంటికే పరిమితం. సోదరి గురుగ్రామ్‌లో పనిచేస్తుంది. తుషార్‌కు ఉద్యోగం ఉన్నా.. డబ్బు, మహిళల మీద మోజుతో సైబర్ నేరాలకు పాల్పడ్డాడు. ఓ యాప్ ద్వారా విపిన్ మొబైల్ నెంబర్ తీసుకున్న అతను, పాపులర్ డేటింగ్ యాప్‌ల్లో ఫేక్ ప్రొఫైల్‌ను క్రియేట్ చేశాడు. బంబ్లీ, స్నాప్‌చాట్ లాంటి మీడియాల్లో అతను ఆ ప్రొఫైల్‌ను పెట్టాడు. ఇండియాకు విజిట్ చేస్తున్న అమెరికా ఫ్రీలాన్స్ మోడల్‌గా అతను ఐడీ క్రియేట్ చేశాడు. ఓ బ్రెజిల్ మోడల్ నుంచి చోరీ చేసిన ఫోటోలు, స్టోరీలతో అతను ఫేక్ ఐడీ సృష్టించాడు. 18 నుంచి 30 ఏళ్ల మధ్య మహిళల్ని అతను టార్గెట్ చేసేవాడు. తొలుత ఆ అమ్మాయిలను స్నేహితులుగా మార్చుకుని .. మోసాలకు పాల్పడ్డాడు. అమ్మాయిల నుంచి నమ్మకం గెలిచిన తర్వాత వారి ఫోన్ నెంబర్లు తీసుకునేవాడు. ఆ తర్వాత ఫ్రెండ్‌షిప్ పేరుతో రహస్య ఫోటోలు, వీడియోలను అడిగేవాడు. ఆ తర్వాత ఆ విజువల్స్‌ను అతను తన ఫోన్‌లో సేవ్ చేశాడు. తొలుత వ్యక్తిగత సంతోషం కోసం చేసినా.. ఆ తర్వాత అతను బెదిరింపులకు పాల్పడ్డాడు. తన వద్ద ఉన్న వీడియోలను చూపించి డబ్బు కోసం బెదిరించేవాడు. ఒకవేళ ఎవరైనా డబ్బులు ఇవ్వనని బెదిరిస్తే, అప్పుడు అతను ఫోటోలు, వీడియోలను అప్‌లోడ్ చేస్తానని బెదిరించేవాడు. బంబ్లీ డేటింగ్ యాప్‌లో 500 మంది , స్నాప్‌చాట్‌లో 200 మంది అమ్మాయిలతో చాటింగ్ చేసేవాడు. అయితే ఢిల్లీ వర్సిటీ సెకండ్ ఇయర్ అమ్మాయిని సైబర్ మోసం చేసిన కేసులో అతను చిక్కాడు. బంబ్లీలో అతను అమెరికా మోడల్‌గా పరిచయం చేసుకున్నాడు. ఫ్రెండ్‌షిప్ చేసి ఆ తర్వాత వాట్సాప్, స్నాప్‌చాట్‌లో ప్రైవేట్ చాటింగ్ చేశాడు. బాధితురాలు వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు షేర్ చేసింది. వ్యక్తిగతంగా కలుసుకునేందుకు అతను ఇష్టపడలేదు. ఆ తర్వాత ప్రైవేటు వీడియోను పంపి డబ్బుల కోసం బెదిరించాడు. ఒకవేళ డబ్బులు ఇవ్వకుంటే లీక్ చేస్తానని హెచ్చరించాడు. బెదిరింపులు ఎక్కువ కావడంతో ఆమె తన పేరెంట్స్‌కు చెప్పింది. దీంతో వాళ్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఏసీపీ అరవింద్ యాదవ్ పర్యవేక్షణలో సైబర్ పోలీసులు ఓ బృందంగా మారి.. ఇంటెలిజెన్స్ ద్వారా తుషార్ కార్యకలాపాలను గుర్తించాడు. షాకార్‌పుర్‌లో రెయిడ్ చేసి అతన్ని అరెస్టు చేశారు. పోలీసులు తమ ఆపరేషన్‌లో ఓ మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాంట్లో విపిన్‌తో లింకున్న డేటాను సేకరించారు. 13 క్రెడిట్ కార్డులు కూడా ఉన్నాయి. ఢిల్లీకి చెందిన 60 మంది మహిళలతో జరిపిన వాట్సాప్ సంభాషణలను కూడా రికవరీ చేశారు. తుషార్‌కు చెందిన రెండు అకౌంట్లను సీజ్ చేశారు. ఒకదాంట్లో పేమెంట్స్ ఉన్నాయి.

# పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు.. ఆరుగురు మృతి

**చెన్నై:** తమిళనాడులోని విరుధునగర్ జిల్లాలో భారీ పేలుడు సంభవించింది. సత్తూర్ సమీపంలోని పటాకుల ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు చోటుచేసుకున్నది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పటాకుల పేలుడు ధాటికి కార్మికులు కొన్ని మీటర్ల దూరం ఎగిరిపడ్డారు. సమీపంలోని ఆరు ఇండ్లు ధ్వంసమయ్యాయి. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను దవాఖానకు తరలించారు. వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని అధికారులు వెల్లడించారు. ముగ్గురి మృతదేహాలను వెలికితీశామన్నారు. కాగా, గతేడాది అక్టోబర్‌లో కూడా తిరువూరు జిల్లాలోని ఓ పటాకుల గోడౌన్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో ముగ్గురు మృతిచెందారు. వారిలో 9 నెలల చిన్నారి కూడా ఉన్నది. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పేలుడు ధాటికి 10 ఇండ్లకుపైగా ధ్వంసమయ్యాయి.

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
ఆదివారం
5 జనవరి 2025




# ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి

**శివరాత్రి నాటికి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రారంభించాలి**

- భక్తులకు వేగంగా దర్శనం, మంచి వసతి, ఆహ్లాదకర వాతావరణం కల్పనకు కృషి
- అంబేద్కర్ జంక్షన్ వద్ద కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు
- వేములవాడ ఆలయ అభివృద్ధిపై రివ్యూ నిర్వహించిన ప్రభుత్వ విప్

**ప్రజానావ, సిరిసిల్ల:** ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. బద్ది పోచమ్మ ఆలయం రిన్నోవేషన్ పనులు, శివార్చన వేదిక నిర్మాణం, గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి, వేములవాడ-కోరుట్ల, వేములవాడ వట్టెమ్లా రోడ్డు విస్తరణ పనులు, మూడవ బ్రిడ్జి నుంచి రాజేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు విస్తరణ పనులు, భక్తులకు ఆధునిక వస్తువుల కల్పన, అన్నదానం భవన్ నిర్మాణం, అంబేద్కర్ జంక్షన్, జయవరం లేఔట్ అభివృద్ధి వంటి సుమారు 199.49 కోట్ల విలువ గల పనులపై ప్రభుత్వ విప్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆలయ కార్యాలయంలో సామాగ్రి ఫర్నిచర్ కొనుగోలు చేయమని సంవత్సరం క్రితం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు చేయలేదని ఆయన ఆలయ అధికారుల పై మండిపడ్డారు. సంక్రాంతి నాటికి అన్నదాన భోజన హాల్, సమావేశ మందిరంలో నూతన ఫర్నీచర్ అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు. ఆలయం వద్ద భక్తుల వసతి కోసం సూట్ రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తుల వసతి దగ్గర పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దోమలు వంటి సమస్యలు రాకుండా రెగ్యులర్ ఫాగ్గింగ్ జరగాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద బోనాలు, పట్నాల మండపాలు, వేయిటింగ్ హాల్ నిర్మాణానికి 39 గుంటల భూమి సేకరించామని, 9 కోట్ల 90 లక్షలతో చేపట్టిన బద్ది పోచమ్మ రిన్నోవేషన్ పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గుడి చెరువు విస్తరణ కోసం 34 ఎకరాల పట్టా భూమి సేకరించామని, 12 కోట్లతో గుడి చెరువు మిని ట్యాంక్ బండ్ అభివృద్ధి, ఫ్యామిలీ థియేటర్, విగ్రహం, నీటి సరఫరా, విద్యుత్ ,ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్ పనులు శివరాత్రి కు ముందు ప్రారంభం కావాలని అన్నారు. ఒక తీరం వైపు భక్తులు స్నానం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉండాలని, అక్కడ బోటింగ్ సౌకర్యం కూడా మరో తీరం వైపు ఉండే విధంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి జరగాలని అన్నారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని, అక్కడ అంబెడ్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శివార్చన వేదిక వద్ద అవసరమైన సామాగ్రి, ఇతర పనులు పూర్తిచేయాలని అన్నారు. వేములవాడ- కోరుట్ల, వేములవాడ -వట్టేమ్ల కు 9 కోట్ల 95 లక్షలతో చేపట్టిన 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు శివరాత్రి నాటికి పూర్తి కావాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. మూల వాగు బ్రిడ్జి నుంచి దేవాలయం వరకు రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు.

ఆలయ విస్తరణ కు సంబంధించి డి.పి.ఆర్ పనులు నెలాఖరు నాటికి, అన్నదాన సత్ర భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే అందించాలని అన్నారు. వేములవాడ ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చేందుకు వీలుగా ఆలయం బయట ఉన్న గుడి చెరువు అభివృద్ధి, బద్దె పోచమ్మ, రోడ్డు విస్తరణ పనులు, జంక్షన్ అభివృద్ధి వంటి పనులు శివరాత్రి లోపు ప్రారంభం కావాలని, ఆలయం లోపల విస్తరణ పనులు శివరాత్రి తర్వాత ప్రారంభించేలా ప్రణాళిక తయారు చేయాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, వేములవాడ దేవాలయం సంబంధించి సమావేశ మందిరం, భోజన హాల్ లో అవసరమైన ఫర్నిచర్ కు వెంటనే షార్ట్ టెండర్ పిలిచి 3 రోజులలో కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలల కాలంలో గుడి చెరువు దగ్గర చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, వేములవాడ దేవస్థానం అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# జెండా గద్దెపై కార్పొరేటర్ పేరు తొలగించాలి

**కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ ఫిర్యాదు**

**ప్రజానావ, కరీంనగర్:** నగరంలోని 41వ డివిజన్‌లో స్మార్ట్ సిటీ లో భాగంగా రోప్ హైమాస్ట్ లైట్లను ఏర్పాటు చేసి, జెండా గద్దె ఏర్పాటు చేస్తే, స్థానిక కార్పొరేటర్ అక్రమంగా తన పేరిట శిలాఫలకాన్ని ఏర్పాటు చేసుకున్నారని, దానిని వెంటనే తొలగించాలని కలెక్టర్, మున్సిపల్ కమిషనర్ కు బీజేపీ నాయకుడు బండారి ఆంజనేయులు ఫిర్యాదు చేశారు. డివిజన్‌లోని హనుమాన్ టెంపుల్ చౌరస్తాలో ఇటీవల హైమాస్ట్‌లైట్లను ఏర్పాటు చేశారని, లోగోడ ఈ ప్రాంతంలో స్థానిక ప్రజలు, కాలనీవాసులు జాతీయ జెండాను ప్రతి ఏటా ఎగరవేస్తున్నారని తెలిపారు. అయితే ఇటీవల స్థానిక డివిజన్ కార్పొరేటర్ వేణు ఏళ్ల తరబడిగా ఉన్న జెండా గద్దెను తొలగించి, తన వ్యక్తిగత ఇమేజ్ కోసం హైమాస్ట్‌లైట్ వద్ద కొత్త గద్దె నిర్మాణం చేపట్టారని తెలిపారు. స్థానికప్రజల జెండా గద్దె, మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటుచేసిన హైమాస్ట్‌లైట్ గద్దెకు కార్పొరేటర్ వేణు ఒక్కరే తన పేరిట శిలాఫలకాన్ని ఏర్పాటు చేసుకున్నారని, ఈ విషయంపై స్థానిక ప్రజలు ప్రశ్నిస్తే దురుసుగా ప్రవర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని లోగోడ కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ కి, తదనంతరం జిల్లా కలెక్టర్ కి కూడా ఫిర్యాదు చేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- సంక్షేమ పథకాలు పేదలకు చేరాలి
- ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ప్రజానావ, బెజ్జంకి:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సత్తా చాటేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలంతా కలిసి కట్టుగా కృషి చేయాలని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం బెజ్జంకి మండలకేంద్రంలోని సత్యార్జున గార్డెన్ లో నిర్వహించిన మండల కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలను తేలికగా తీసుకోవద్దని,గెలుపు లక్ష్యంగా అందరం కష్టపడి పని చేయాల్సిన అవసరం ఉందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు మరింత చేరువ కావాలన్నారు.ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాల్సిన బాధ్యతను ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. గత పదేళ్ల లో కేసీఆర్ సాగించిన నిరంకుశ పాలన,ఏడాదిగా రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలన గురించి,పాలనలో తేడాలు గురించి వివరిస్తూ ప్రజలకు అవగాహన కలిగించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నాలుగేళ్ల గడువుందని, ఇచ్చిన హామీలన్నింటి పూర్తిస్థాయిలో అమలు చేయడం జరుగుతుందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగాలిచ్చిన ఘనత రేవంత్ రెడ్డి సర్కార్ కే దక్కుతుందని ఆయన పేర్కొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపుకోసం అనుసరించాల్సిన వ్యూహాలు,పార్టీ బలోపేతం తదితర అంశాలపై పార్టీ నాయకులు,కార్యకర్తలకు ఎమ్మెల్యే దశాదిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్,మాజీ ఎంపీపీ,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,మండల పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు అక్కరవేణి పోచయ్య ముదిరాజ్,ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరి శ్రీనివాస్ రెడ్డి,మాజీ మండల అధ్యక్షులు చెప్యాల శ్రీనివాస్ గౌడ్,పార్టీ నాయకులు డాక్టర్ పోతిరెడ్డి రాజశేఖర్ రెడ్డి,మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య,దేవస్థాన చైర్మన్ జెల్ల ప్రభాకర్ యాదవ్,శానగొండ శ్రావణ్ కుమార్,శానగొండ శరత్,కర్రావుల శంకర్,బోనగం రమేష్,కొంకటి రాములు,జంగిటి సంజీవ రెడ్డి, కర్రావుల సందీప్,ఎండీ జహంగీర్,ఇస్కిళ్ళ ఐలయ్య,బోనగిరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్భగవద్గీత పారాయణ పోటీలో లాస్యశ్రీకి స్వర్ణ పతకం



**ప్రజానావ, వేములవాడ:** అద్విత ఇంటర్నేషనల్ స్కూల్‌లో చదువుతున్న 5వ తరగతి విద్యార్థిని విజయవాడలో నిర్వహించిన ప్రతిష్టాత్మక శ్రీమద్భగవద్గీత పారాయణ పోటీలో స్వర్ణ పతకం, సర్టిఫికేట్ సాధించింది. ఈ మేరకు శనివారం లాస్యశ్రీని పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ అనుదీప్ సౌగని, ప్రిన్సిపాల్ శ్రీమతి మధురి శ్వేత అభినందనలు తెలిపారు. ఆమె తల్లిదండ్రుల మద్దతు, ప్రోత్సాహం, ఈ విజయానికి కీలకంగా నిలిచాయని పేర్కొన్నారు. అద్విత ఇంటర్నేషనల్ స్కూల్ ప్రతి విద్యార్థి తమ ప్రయత్నాలలో మెరవాలని కోరుకున్నారు.



**ప్రజానావ, బెల్లంపల్లి:** 13వ వార్డు కౌన్సిలర్, టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ ఆధ్వర్యంలో గాంధీనగర్ లోని అంగన్‌వాడీ స్కూల్‌లో పిల్లలు, గర్భిణులు పౌష్టికాహారంలో భాగంగా బాలమృతం కోడిగుడ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ స్వప్న, పిల్లలు, గర్భిణులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి కవ్వంపల్లి పరామర్శ



**ప్రజానావ, బెజ్జంకి:** మానకొండూర్ నియోజకవర్గం బెజ్జంకి మండల కేంద్రంలోని గీతా ఆశ్రమ పాఠశాల కరస్పాండెంట్ నారెడ్డి సుదర్శన్ రెడ్డి తల్లి ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను మానకొండూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ పులి క్రిష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్, మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, బైర సంతోష్ తదితరులు ఉన్నారు.

## బీజేపీ నాయకుల పరామర్శ



**ప్రజానావ, బెజ్జంకి:** గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ కార్యకర్త తడకపెల్లి శ్రీపాల్ తండ్రి తడకపెల్లి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ కిషన్ మోర్చ కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు కొలిపాక రాజు పరామర్శించారు. బాధిత కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరితో మండల ప్రధాన కార్యదర్శి ముస్కే మహేందర్, మండల ఉపాధ్యక్షులు గైని రాజు,బిజెవైఎం మండల అధ్యక్షులు తూముల రమేష్ యాదవ్,మండల అధికార ప్రతినిధి అన్నాడి అజిత్ రెడ్డి,గాగిల్లాపూర్ గ్రామ మాజీ బూత్ అధ్యక్షులు కల్లెపల్లి శ్రీషేత్,కొండ్రా వినయ్,బోయిని గణేష్ తదితరులు ఉన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రసమయి పరామర్శ



**ప్రజానావ, బెజ్జంకి:** బెజ్జంకి మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన రామంచ దుర్గయ్య, కత్తి నర్సయ్య గౌడ్ కుటుంబాలను మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపి, మనో ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, చింతకింది శ్రీనివాస్ గుప్తా, నాయకులు లింగాల బాబు, బొల్లం శ్రీధర్(పెద్దన్న), బండి రమేష్, ఎర్రవెల్లి శ్రీనివాస్, కల్లూరి రవి, బండారి రాములు, కత్తి గంగారాం, కత్తి నర్సయ్య, కత్తి శ్రీనివాస్, జంగిటి శంకర్, బోనగిరి నవీన్, లింగాల శ్రీనివాస్, లింగాల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**తిమ్మాపూర్, ప్రజానావ:** తిమ్మాపూర్, గన్నేరువరం యూనిట్ టీఎన్జీవోస్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను పోలు కిషన్ అధ్యక్షతన కార్యదర్శి అంబటి నాగరాజు, కోశాధికారి పుప్పాల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో ఈఎన్సీ ఇరిగేషన్ కాన్ఫరెన్స్ హాల్ 'ఎల్ఎండీకాలనీలో శనివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఈఎన్సీ శంకర్, ఎస్ఈలు పీ సుమతి, పీ రమేష్, సుధాకర్ రెడ్డి , జేడీడబ్ల్యూఏ పీవీ.నరసింహ రావు, రిటైర్డ్ఈఎన్సీ ఎన్ వేంకటేశ్వర్లు, ఈఈలు నూనె శ్రీధర్, నాగభూషణం రావు, రాష్ట్ర నాయకులు రాగి శ్రీను, హరి కిషన్ జిల్లా నాయకులు రవీందర్ రెడ్డి, జి రమేష్, ప్రసాద్ రెడ్డి , ఎన్టీపీఏ వేంకటేశ్వర్ రావు, రామచంద్ర రెడ్డి, వెంకట్ రెడ్డి, సరస్వతి, రాజ్ కుమార్, లావణ్య, కరుణ, అస్గర్, కె శ్రీను, పి శ్రీను, అజయ్, యుగేందర్, సంతోష్, లచ్చయ్య, కుమార స్వామి, క్లాస్ ఫోర్ అధ్యక్షుడు రాజయ్య, వివిధ సంఘాల నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

- రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి
- జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ
- గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి
- రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజానావ, సిరిసిల్ల:** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డ భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ కియ్యా నాయక్, ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ లక్ష్మణ్, ఈఈ పి.అర్. సుదర్శన్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ, రవాణా శాఖ అధికారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

**ప్రజానావ, బెజ్జూర్ :** మండలంలోని ఏటిగూడ గ్రామ సమీపంలో శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులకు గాయాలు అయినట్లు స్థానికులు తెలిపారు. వారి వివరాల ప్రకారం.. బెజ్జూరు నుంచి పాపంపేట వైపు వెళ్తునన 102 అంబులెన్స్(టీఎస్ 08యూఎల్5510) తలాయి నుంచి బెజ్జూర్ వైపు వెళ్తున్న బైక్(టీఎస్01ఈఈ6329)ను ఎదురుగా ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న తలాయి గ్రామానికి చెందిన పానెం భీమయ్య, ఆత్రం నీలయ్యకు గాయాలయ్యాయి. వైద్య చికిత్సల కోసం 108 అంబులెన్స్ లో వీరిని బెజ్జూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మెరుగైన వైద్యం కోసం కాగజ్ నగర్ తీసుకువెళ్లడం జరిగిందని కుటుంబ సభ్యులు అన్నారు.

## ఇరిగేషన్ అసోసియేషన్ విస్తృతస్థాయి సమావేశం



**ప్రజానావ, తిమ్మాపూర్:** తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీకాలనీలోని సీఈ కార్యాలయంలో ఇరిగేషన్ అసోసియేషన్ విస్తృత సాయి సమావేశం నిర్వహించారు. టైగర్ అసోసియేషన్ రూపకర్తలు రిటైర్సి ఈఎన్సి నల్ల వెంకటేశ్వర్లు, జనరల్ సెక్రెటరీ నాగేంద్రరావు, ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, మహేశ్వర్‌తో పాటు ఈఎన్సీ శంకర్, సీఈ సుధాకర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం పలువురు రిటైర్డ్ ఉన్నతాధికారులను సన్మానం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల్లో ఉన్న సమస్యలు పెండింగ్ బిల్స్ విషయంలో పలువురి అభిప్రాయాలు వినతి పత్ర రూపంలో తీసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని శ్రీధర్ అన్నారు. గత కొంతకాలంగా ఉద్యోగులు సమస్యలపై సతమతమవుతున్నారని, ఇప్పటికైనా తమ సమస్యలను పరిగణలోకి తీసుకొని పరిష్కరిస్తుందని ఆశిస్తున్నామని తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘ భవనం నిర్మాణం చేపట్టేందుకు కరీంనగర్ హైదరాబాద్ ప్రాంతాల్లో భూమిని సేకరించి భవన నిర్మాణం చేపట్టుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎండీ క్యాంప్ ఈ నాగభూషణం వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రకాష్, ప్రసాద్, రామ్, ప్రవీణ్, పరుశురాం, కవిత, మునేంద్ర, అభినవ్ రెడ్డితోపాటు 31 జిల్లాల డీఈఈ, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్‌లో నిత్యావసరాలు మాయం

### హాస్టల్ సిబ్బందిపై అనుమానాలు ?

**ప్రజానావ, జమ్మికుంట:** స్థానిక జమ్మికుంట పట్టణ పరిధిలోని ఇంటర్, డిగ్రీ ప్రభుత్వ కళాశాల బీసీ హాస్టల్ విద్యార్థుల ఆకలి తీర్చాల్సిన ఆహార సరుకులను అర్ధరాత్రులు ఎవ్వరికీ అనుమానం రాకుండా బట్టల బ్యాగులు, సూటుకేసుల్లో అక్రమంగా తరలిస్తున్నారని కొద్దిరోజులుగా హాస్టల్ పరిసర ప్రాంత నివాసులు బహిరంగంగానే చెబుతున్నారు. అందుకు సాక్ష్యంగా శుక్రవారం అర్ధరాత్రి దాదాపు 12 గంటల ప్రాంతంలో కాలనీ వాసులు చెప్పినట్లుగానే హాస్టల్ సరుకులు భద్రపరిచే గది కీ బయట ప్రత్యక్షమైంది. వీటిపై లోతుగా వివరాలు సేకరించగా విస్తుపోయే నిజాలు వెలుగుచూస్తున్నాయి. ఇటీవల వార్డెన్ స్థానికంగా ఉండకపోవడం, తనకు ఇష్టం వచ్చిన సమయంలో చుట్టంచూపుగా రావడంతో పర్యవేక్షణ లోపించింది. దీంతో హాస్టల్ విద్యార్థులు రెండు గ్రూపులుగా మారి బయటి వ్యక్తులతో గ్యాంగ్ వార్ జరిగినట్లు తెలిసింది. అంతేకాక హాస్టల్ సిబ్బంది వస్తువుల చేతివాటం, అక్రమంగా ఇతర గుర్తు తెలియని వ్యక్తులతో తరలిస్తూ అక్రమార్జన ధ్యేయంగా వార్డెన్ నిధుల స్వాహా వ్యవహారాలు బయటపడుతున్నాయి అనే వార్తలు వినిపిస్తున్నాయి. దీనిపై సంబధిత వార్డెన్ ను ఫోన్ ద్వారా వివరణ కోరగా పొంతనలేని సమాధానాలు చెబుతూ దాటవేస్తున్నాడు. అంతేకాకుండా ఈ ఘటనపై పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశామని, పోలీసుల పెట్రోలింగ్ వైఫల్యమేనని ఆయన చెప్పడం విశేషం.



# పర్రె మేడిగడ్డకు పడలే.. రేవంత్ పుర్రెకు పడింది

- స్థానిక సంస్థల ఎన్నికలు శ్రేణులు సిద్ధంగా ఉండాలి
- సిరిసిల్లలో మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యలు



**ప్రజానావ, సిరిసిల్ల:** 'పర్రె మేడిగడ్డకు పడలే.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుర్రెకు పడింది' అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన సిరిసిల్లలో పర్యటించారు. ఈ సందర్భంగా సిరిసిల్ల తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. మేడిగడ్డ విషయంలో కాంగ్రెస్ నేతలే ఏదో దొంగచాటుగా చేస్తున్నారనే అనుమానం కలుగుతోందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఏడాది స్థానిక సంస్థల ఎన్నికలు జరుగబోతున్నాయని.. కాబట్టి బీఆర్ఎస్ నేతలు ఎవరూ ప్రేక్షక పాత్ర పోషించొద్దని కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం కుట్ర పూరితంగా ఎన్ని కేసులు పెట్టినా భయపడొద్దని.. ఎవరు ఏం చేయలేరు అని అన్నారు. బీఆర్ఎస్పై సోషల్ మీడియాల్లో చిల్లర పోస్టులు పెట్టించే వారిని, పెట్టిన వారిని ఎవరినీ వదిలిపెట్టమని కీలక వ్యాఖ్యలు చేశారు. బాక్సింగ్ కిందపడ్డా నిలబడి కొట్లాడేటోడే వీరుడు అని అన్నారు. పార్లమెంటే ఎన్నికల్లో కాంగ్రెస్కు 8, బీజేపీ 8 సీట్లు వచ్చాయి. మనకు సున్నా సీట్లొచ్చినా భయపడలేదు. మళ్లీ దేశంలో కేసీఆర్ చక్రం తిప్పే రోజు తప్పకుండా వస్తుందని జోస్యం చెప్పారు. నాడు 369 కోట్ల రెవెన్యూ మిగులుతో అధికారంలోకి వస్తే.. మనం దిగిపోయేనాడు 5 వేల 564 కోట్ల మిగులుతో కాంగ్రెస్కు అప్పజెప్పామని తెలిపారు. రెవెన్యూ మిగులు విషయంలో ముఖ్యమంత్రిదో మాట, ఉప ముఖ్యమంత్రిదో మాట అని ఎద్దేవా చేశారు. పదేళ్లలో 4 లక్షల 17 వేల కోట్లు మనం అప్పు చేస్తే.. కాంగ్రెస్ ఒక ఏడాదిలో 1 లక్షా 37 వేల కోట్ల అప్పుజేసిందని విమర్శించారు. తాము చేసిన అప్పుల వల్ల జరిగిన అభివృద్ధి జరిగింది.. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల ప్రజలకు ఏం ఒరిగిందో చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా పేరిట పేదల పొట్ట కొట్టడం తప్ప ఏం చేయలేదని మండిపడ్డారు. రాష్ట్రాన్ని నిలువునా దోచుకొని ఢిల్లీకి మూటలు పంపుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ హైకమాండ్కు తెలంగాణ ఏటీఎంలా మారిందని అన్నారు. కొడంగల్ భూములివ్వని కేసులో కూడా తనను ఇరికించే ప్రయత్నం చేశారు. ఆరు కేసుల్లో ఎలా ఇరికిద్దామా అనే ఆలోచనలో పడ్డారని అన్నారు. వాళ్లు కేసుల గురించి ఆలోచించినా సరే.. మనం రైతుల గురించి ఆలోచిద్దామని కీలక పిలుపునిచ్చారు. త్వరలో సభ్యత్వ నమోదు ప్రారంభించి బూత్ కమిటీ నుంచి రాష్ట్ర కమిటీలు వేసుకుందామని అన్నారు. రైతుభరోసాపై గ్రామాల్లో నాయకులంతా చర్చ పెట్టాలని సూచించారు.

## బెదిరిస్తే బెదిరేది లేదు..

### కాంగ్రెస్ నేత కేకే మహేందర్‌రెడ్డి



**ప్రజానావ, సిరిసిల్ల:** కేటీఆర్‌కు సిరిసిల్ల ప్రజల కష్టాలు పట్టవని, తోకచుక్క వచ్చినట్టు వచ్చి వెళ్తుంటాడని, ఆయన నాయన బెదిరిస్తే బెదిరేది లేదని, తాటాకు చప్పుళ్లకు భయపడతానా? అని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం సిరిసిల్ల పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'కేటీఆర్ ది ఎప్పుడు నెగటివ్ రోలె.. నన్ను తనలా హౌలా గాడు.. లఫూట్ గాడు.. బిచ్చగాడు అనొచ్చు.. కానీ.. నాకు సంస్కారం ఉంది.. నీ ధన, మందు ప్రవాహానికి తట్టుకొని నిలబడిన నన్ను ప్రజలు ప్రజలు ఆదరించారు. నువ్వు ఈ ప్రాంత బిడ్డవు కాదు.. నేను ఈ ప్రాంత బిడ్డను.. నాకెందుకు ఈ ప్రాంత బిడ్డలపై కక్ష ఉంటుంది'.. అని ప్రశ్నించారు. అధికారులు చట్టపరంగా చర్యలు చేపడితే కూసాలు కదులుతున్నాయని, అందుకే ఫార్ములా రేసింగ్ విషయంలో పూటకో మాట మాట్లాడుతున్నాడని, పూటకో మాట మాట్లాడడానికి వీల కుటుంబానికి సిగ్గు లేదని దుయ్యబట్టారు. తెలంగాణ ఉద్యమంలో ఆంధ్ర హీరోల పై దాడులు చేసిన మీరు సంధ్య థియేటర్ ఘటన హీరో పై ప్రేమ కురిపిస్తున్నారని విమర్శించారు. ప్రజల కోసం పాటుపడాల్సిందిగా కార్యకర్తలకు చెప్పాల్సింది పోయి నేను మీకోసం లాయర్లను పెడతానడం సిగ్గుచేటు అన్నారు. కుంభకోణాలు లంబకోణాలు లేనిదే మీ అకౌంట్లోకి రూ.1000 కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. మీ పాలనలో చేపలు గొర్రెలు ట్రాక్టర్లు ఇసుక కుంభకోణాలు గమనించే ప్రజలు గత సంవత్సరం డిసెంబర్ మాసంలో బుద్ధి చెప్పారని ఇకనైనా తీరు మార్చుకోవాలని హితవు పలికారు ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ ఏఎంసీ సిరిసిల్ల చైర్మన్ వెలుమల సరూప కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కాముని సునీత టోనీ భైరవేణి రాము కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## భూమి అక్రమ పట్టా

### సస్పెన్షన్‌లో ఉన్న తహసీల్దార్ అరెస్ట్

**ప్రజానావ, సిరిసిల్ల :** ఓ మహిళకు చెందిన ఎకరం భూమిలో నుంచి 36 గుంటల భూమిని మరొక వ్యక్తి పేరు మీద అక్రమంగా పట్టా చేసిన త సిల్దార్ నరేష్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారని, నరేష్‌మూడు కేసుల్లో ఉన్నాడని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు శనివారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన సంటి లస్మవ్వ కు గ్రామ శివారులో సర్వే నెంబర్ 322/4/1 లొ ఒక ఎకరం భూమి కలదు.గత 40 సంవత్సరాల నుండి సాగులో ఉన్నారు.భూమి సంబందించిన రైతుబంధు డబ్బులు కూడా వచ్చాయి.గత రైతుబంధు డబ్బులు రాకపోగా, లస్మవ్వ కూతురు ప్రమీల అధికారులను సంప్రదించగా ధరణి పోర్టల్ నందు 40 గుంటలకు బదులు 06 గుంటల స్థలం మాత్రమే చూపించడంతో చందుర్తి రెవెన్యూ కార్యాలయంలో విచారణ చేయగా మిగితా 34 గుంటల వ్యవసాయ భూమిని మల్యాల గ్రామానికి చెందిన గోంటి రాజానర్సు పై అప్పటి తహసీల్దార్ నరేష్ అక్రమంగా 2018-19 లో పట్టా మార్పు చేసినట్లు గుర్తించింది. దింతో తన తల్లి లస్మవ్వ పేరుపై ఉన్న ఎకరం భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్న గొంటి రాజనర్సు,పట్టా మార్పు చేసిన అప్పటి తాసిల్దార్ నరేష్ తో పాటు అధికారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని లస్మవ్వ కూతురు సంటి ప్రమీల 27 నవంబర్ 2024న చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇప్పటికే మూడు కేసుల్లో ఉండి సస్పెన్షన్ లో ఉన్న తహసీల్దార్ నరేష్ ని అరెస్ట్ చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని,పట్టా మార్పు చేయించుకున్న గుంటి రాజనర్సు మృతి చెందినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు.నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పట్టా చేసిన గతంలో చందుర్తి మండల తహసీల్దార్ గా పని చేసి రిటైర్డ్ అయిన ఇద్దరు పై రెండు కేసులు, నరేశ్‌పై ఇప్పటికే మూడు కేసులు నమోదు చేయడం జరిగిందని చెప్పారు.



**మంచిర్యాల కలెక్టర్ దీపక్‌కుమార్‌ను మందమర్రి ఏరియా జీఎం జీ దేవేందర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శనివారం మంచిర్యాల కార్యాలయంలో కలెక్టర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.**

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..
ఆదివారం
5 జనవరి 2025


# నేను రిటైర్ కావడం లేదు..

## జట్టు కోసమే విశ్రాంతి తీసుకున్నా : రోహిత్



**సిడ్నీ:** ఎట్టకేలకు భారత క్రికెట్ అభిమానుల ఉత్కంఠకు తెరపడింది. సిడ్నీ టెస్టులో రెగ్యులర్ సారథి రోహిత్ శర్మ ఎందుకు ఆడలేదు? టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటిస్తాడా? అనే ప్రశ్నలకు సమాధానం దొరికింది. ఆసీస్‌తో ఐదో టెస్టు రెండో రోజు లంచ్ బ్రేక్ సమయంలో ఇర్ఫాన్ పఠాన్‌తో కలిసి రోహిత్ మాట్లాడాడు. తన భవిష్యత్తుపై ఓ క్లారిటీ ఇచ్చేశాడు. జట్టు అవసరాలే ముఖ్యమని వెల్లడించాడు. అందుకోసమే తాను సిడ్నీ టెస్టులో ఆడకుండా విశ్రాంతి తీసుకున్నట్లు తెలిపాడు. 'నేను రిటైర్మెంట్ తీసుకోవడం లేదు. సిడ్నీ టెస్టు నుంచి మాత్రమే విశ్రాంతి తీసుకున్నా. జట్టు అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీ సుకున్నాను. పెర్త్ టెస్టులో కేఎల్ రాహుల్ – యశస్వి జై స్వాల్ డబుల్ సెంచరీ భాగస్వామ్యంతో మ్యాచ్ విజ యంలో కీలక పాత్ర పోషించారు. ఆ జోడీని మార్చకూడదనే ఉద్దేశంతో పాటు.. ఫామ్ పరంగానూ కేఎల్ మెరుగ్గా ఉన్నాడు. కీలకమైన పోరులో ఫామ్‌తో ఇబ్బందిపడే ప్లేయర్లు వద్దని భావించాం. ఇది చాలా సున్నితమైన నిర్ణయమే. కానీ, మాకు జట్టు ప్రయోజనాలే ముఖ్యం.. ఆ తర్వాతే నేను. మీడియాలో వస్తు న్నట్లు డ్రెస్సింగ్ రూమ్ లో ఎలాంటి సమస్యలు లేవు. అలాంటి ప్రచారా న్ని మనం నియంత్రించ లేం. ఇప్పుడు నేను పరుగులు చేయలేకపోయా. కానీ, రాబోయే ఐదు నెలల్లో పరుగులు చేయనని ఎవరూ గ్యారంటీ ఇవ్వలేరు. ఫామ్ కోసం నిరంతరం శ్రమిస్తా. కానీ ల్యాప్‌ట్యాప్‌లు, పేపర్, పెన్నులను ముందేసుకొనేవారు నేను ఎప్పుడు రిటైర్మెంట్ తీసుకోవాలి? ఎప్పుడు ఏం చేయాలనేది నిర్ణయించలేరు. నేను ఇద్దరు పిల్లల తండ్రిని.. ఏ సమయంలో ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలో తెలుసు. ఇక మైదానంలో (కొన్‌స్టాస్ – బుమ్రా వాగ్వాదంపై) మా కుర్రాళ్లు ఎప్పుడూ ప్రశాంతంగానే ఉంటారు. ఎవరైనా స్లెడ్జింగ్ చేసి రెచ్చగొడితే వారు రియాక్ట్ అవుతారు" అని వ్యాఖ్యానించాడు.

## రెండో ఇన్నింగ్స్‌లోనూ కోహ్లీ విఫలం

### మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలకే పెవిలియన్ కు..



**సిడ్నీ:** ఆస్ట్రేలియా పర్యటనను టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ పేలవ ప్రదర్శనతో ముగించాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా జరుగుతున్న ఆఖరి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లోనూ కోహ్లీ విఫలమయ్యాడు. 12 బంతులాడి ఓ బౌండరీ సాయంతో 6 పరుగులు మాత్రమే చేశాడు. మరోసారి ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీకే వెనుదిరిగాడు. ఈ సిరీస్‌లో కోహ్లీ మొత్తం 9 ఇన్నింగ్స్‌లు ఆడగా.. 8 సార్లు ఔటయ్యాడు. ఒకసారి అజేయ శతకంతో నిలిచాడు. ఈ 8 సార్లు ఔట్ సైడ్ ఆఫ్ స్టంప్ డెలివరీలకే పెవిలియన్ చేరాడు. స్కాట్ బోలాండ్ వేసిన 14వ ఓవర్‌లో స్మిత్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనూ స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లోనే కోహ్లీ ఔటయ్యాడు. తాజా ఇన్నింగ్స్‌లో బౌండరీతో టచ్‌లోకి వచ్చినట్లు కనిపించిన కోహ్లీ.. మరోసారి తన బలహీనతకే వెనుదిరిగాడు. ఔటైన అనంతరం గట్టిగా అరుస్తూ తనపై తానే అసంతృప్తి వ్యక్తం చేశాడు. అతని సతీమణి అనుష్క శర్మ సైతం తీవ్ర అసంతృప్తికి గురైంది. ప్రస్తుతం కోహ్లీ వికెట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది.



# ముగిసిన రెండో రోజు ఆట

- పంత్ ఫాస్టెస్ట్ హాఫ్ సెంచరీ..
- భారత్ రెండో ఇన్నింగ్ స్కోరు 141/6

**సిడ్నీ:** బోర్డర్ – గావస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియా – భారత్ జట్ల మధ్య సిడ్నీ ఐదో టెస్టు జరుగుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి టీమ్ ఇండియా రెండో ఇన్నింగ్స్‌లో ఆరు వికెట్ల నష్టానికి 141 పరుగులు చేసింది. క్రీజ్‌లో రవీంద్ర జడేజా (8), వాషింగ్టన్ సుందర్ (6బి) ఉన్నారు. ప్రస్తుతం టీమ్‌ఇండియా ఆధిక్యం 145 పరుగులకు చేరింది. రిషభ్ పంత్ (61, 33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లు) వేగవంతమైన హాఫ్ సెంచరీ చేశాడు. బోలాండ్ 4.. కమిన్స్, వెబ్‌స్టర్ ఒక్కో వికెట్ తీశారు. మొదటి ఇన్నింగ్స్‌లో భారత్ 185 పరుగులు చేయగా.. ఆసీస్ 181 పరుగులకు ఆలౌటైంది.

### వచ్చినప్పటి నుంచి..

నాలుగు పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించిన ఉత్సాహంతో భారత్ రెండో ఇన్నింగ్స్‌ను ప్రారంభించింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ (22) తొలి ఓవర్‌లోనే నాలుగు ఫోర్లు కొట్టాడు. అదీనూ స్టార్క్ వేసిన ఓవర్ కావడం గమనార్హం. మరోవైపు ఆరంభంలో ఆచితూచి ఆడిన కేఎల్ (13) బౌండరీతో పరుగుల ఖాతా తెరిచాడు. వీరిద్దరూ ఏడు ఓవర్లలోనే 42 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యం నిర్మించారు. అయితే, బోలాండ్ స్వల్ప వ్యవధిలో చెలరేగి ఓపెనర్లను పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత విరాట్ కోహ్లీ (6) తన ఆఫ్‌సైడ్ బలహీనతతో వికెట్ సమర్పించాడు. శుభ్‌మన్ గిల్ (13) వేగంగా ఆడేందుకు ప్రయత్నించి ఔటయ్యాడు. 41/0తో ఉన్న స్కోరు 78/4కి పడిపోయింది. వరుసగా వికెట్లను కోల్పోయినప్పటికీ.. క్రీజ్‌లోకి వచ్చిన రిషభ్ పంత్ మాత్రం నెమ్మదించలేదు. తొలి బంతి నుంచే దూకుడుగా ఆడేశాడు. ఈ క్రమంలో పలు బంతులు అతడిని తాకినా ఏమాత్రం వెనకడుగు వేయలేదు. స్టార్క్ బౌలింగ్‌లో వరుసగా రెండు సిక్స్‌లు బాదేశాడు. కేవలం 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ సాధించాడు. జడేజాతో కలిసి ఐదో వికెట్‌కు 46 పరుగులు జోడించాడు. అంతా బాగుందనుకున్న వేళ.. మళ్లీ బోలాండ్, కమిన్స్ అద్భుతమైన స్పెల్‌తో భారత్‌ను ఇబ్బందుల్లోకి నెట్టారు. పంత్, నితీశ్ (4)ను ఔట్ చేశారు. అయితే, రెండో రోజు ఆట ముగింపునకు మరికొద్ది సమయం ఉండనగా జడేజా ఇచ్చిన క్యాచ్‌ను స్మిత్ నేలపాలు చేశాడు. లైఫ్ రావడంతో ఏమాత్రం షాట్లకు పోకుండా జడేజా ఆటను ముగించాడు.

### చెలరేగిన భారత బౌలర్లు

సిడ్నీటెస్టులో భారత్ స్వల్ప ఆధిక్యం సాధించడంలో భారత బౌలర్లు కీలక పాత్ర పోషించారు. కెప్టెన్ బుమ్రా ముందుండి నడిపించాడు. ఓవర్ నైట్ 9/1తో ఆటను ప్రారంభించిన ఆసీస్‌ను బుమ్రా (2/33) దెబ్బ కొట్టాడు. డేంజరస్ ఆటగాడు మార్నస్ లబుషేన్ (2)ను బుమ్రా ఔట్ చేశాడు. ఆ తర్వాత సిరాజ్ (3/51), ప్రసిధ్ (3/42), నితీశ్ (2/32) అదరగొట్టారు. ఇన్నింగ్స్ 31వ ఓవర్ తర్వాత వెన్ను నొప్పితో బుమ్రా మైదానం వీడాడు. అప్పటికి ఆసీస్ ఐదు వికెట్లను కోల్పోయింది. స్కానింగ్ అనంతరం బుమ్రా మళ్లీ డగౌట్‌కు వచ్చాడు. ఈ సమయంలో విరాట్ నాయకత్వం చేపట్టాడు. సిరాజ్ నేతృత్వంలోని బౌలింగ్ దళం ఆసీస్ మిగతా వికెట్లను పడగొట్టింది.



## టెస్ట్‌ల్లో రిషబ్ పంత్ ఫాస్టెస్ట్ ఫిఫ్టీ

### రెండో భారత ఆటగాడిగా రికార్డు

**సిడ్నీ:** సిడ్నీ క్రికెట్ గ్రౌండ్‌లో ఆస్ట్రేలియాతో జరుగుతోన్న ఐదో టెస్టులో రిషబ్ పంత్ తుఫాన్ హాఫ్ సెంచరీతో చెలరేగాడు. సిడ్నీ టెస్ట్‌లో భారత ఆటగాడు చేసిన రెండో ఫాస్టెస్ట్ టెస్ట్ హాఫ్ సెంచరీని నమోదు చేశాడు. 14వ ఓవర్ తొలి బంతికి విరాట్ కోహ్లీని ఔట్ చేసిన స్కాట్ బోలాండ్.. రెండో బంతిని లెంగ్త్‌లో వేసాడు. పంత్ ఏ మాత్రం ఆలోచించకుం డా మిడాన్ మీదుగా సిక్సర్ తరలించాడు. ఈ షాట్‌కు బోలాండ్‌తో పాటు ఆసీస్ ఆటగాళ్లు, కామెంటేటర్లు అవాక్కయ్యారు. 'అద్భుతం.. వాటే ప్లేయర్. ఏ గుండెరా అది'అంటూ కామెంటేటర్లు తమ వ్యాఖ్యానంతో పంత్‌ను ప్రశంసించారు. ప్రస్తుతం ఈ షాట్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. విరాట్ కోహ్లీ ఔటయ్యాడనే భయం లేకుండా పంత్ దూకుడుగా ఆడటం చూసి అవాక్కవుతున్నారు. వెబ్‌స్టర్ వేసిన 18వ ఓవర్‌లో హ్యాట్రిక్ బౌండరీలు సాధించిన పంత్.. అతని మరుసటి ఓవర్‌లో ఓ భారీ సిక్సర్‌తో బౌండరీ బాదాడు. మిచెల్ స్టార్క్ వేసిన 22వ ఓవర్‌లో వరుసగా రెండు సిక్స్‌లు బాదిన పంత్ 29 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 98 బంతులాడి 40 పరుగులే చేసిన పంత్.. తాజా ఇన్నింగ్స్‌లో మాత్రం మరో లెవెల్‌లో బ్యాటింగ్ చేస్తున్నాడు. పంత్ బ్యాటింగ్ చూస్తుంటే.. తనదైన శైలిలో ఆడుతానని టీమిండియా మేనేజ్‌మెంట్ నుంచి పర్మీషన్ తెచ్చుకున్నట్లు అనిపిస్తోంది. పంత్ కేవలం 29 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్ల సహాయంతో తన హాఫ్ సెంచరీని పూర్తి చేశాడు. గతంలో 2022లో శ్రీలంకపై 28 బంతుల్లో రిషబ్ పంత్ హాఫ్ సెంచరీ పూర్తి చేసిన సంగతి తెలిసిందే. ఇది ఆస్ట్రేలియాలో విజిటింగ్ బ్యాటర్ చేసిన అత్యంత వేగవంతమైన అర్ధశతకంగా నిలిచింది. ఇంగ్లండ్‌కు చెందిన జాన్ బ్రౌన్ (1895), రాయ్ ఫ్రెడరిక్స్ (1975) లు గతంలో 33 బంతుల్లో ఈ రికార్డును కలిగి ఉన్నారు. వికెట్ కీపర్ కం బ్యాటర్ రిషబ్ పంత్ ఆసీస్ బౌలర్ స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో సిక్సర్‌తో తన ఇన్నింగ్స్‌ను ప్రారంభించాడు. ఇదే క్రమంలో వచ్చిన ప్రతీ బంతిపై ప్రతాపం చూపించిన రిషబ్ పంత్.. తుఫాన్ ఇన్నింగ్స్‌తో చెలరేగిపోయాడు.



## తొలి ఓవర్‌లో అత్యధిక పరుగులు..

### చరిత్ర సృష్టించిన యశస్వి జైస్వాల్

**సిడ్నీ:** టీమిండియా యువ బ్యాటర్ యశస్వి జైస్వాల్ చరిత్ర సృష్టించాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే తొలి ఓవర్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో సిడ్నీ వేదికగా జరుగుతున్న ఐదో టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ ఈ ఫీట్ సాధించాడు. మిచెల్ స్టార్క్ వేసిన తొలి ఓవర్‌లో యశస్వి జైస్వాల్ 4 బౌండరీలు బాది 16 పరుగులు పిండుకున్నాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలోనే ఇన్నింగ్స్ తొలి ఓవర్‌లో భారత బ్యాటర్ చేసిన అత్యధిక పరుగులు ఇవే. ఈ క్రమంలోనే అతను వీరేంద్ర సెహ్వాగ్, రోహిత్ శర్మల రికార్డ్‌ను అధిగమించాడు. 2005లో కోల్‌కతా టెస్ట్‌లో సెహ్వాగ్ తొలి ఓవర్‌లో 13 పరుగులు చేశాడు. 2023లో నాగ్‌పూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో కమిన్స్ వేసిన తొలి ఓవర్‌లో రోహిత్ 13 పరుగులే చేసి సెహ్వాగ్ రికార్డ్ సమం చేశాడు. తాజా మ్యాచ్‌లో యశస్వి ఈ ఇద్దర్నీ అధిగమించాడు. స్టార్క్ వేసిన తొలి బంతిని డాట్ చేసిన యశస్వి జైస్వాల్.. షార్ట్ పిచ్‌గా వచ్చిన రెండో బంతిని స్లిప్ కార్డన్ మీదుగా బౌండరీ తరలించాడు. మూడో బంతిని కూడా స్టార్క్ బౌన్సర్‌గా సంధించగా.. జైస్వాల్ బౌండరీ కొట్టాడు. నాలుగో బంతిని లేట్ కట్‌తో బౌండరీగా తరలించాడు. హ్యాట్రిక్ బౌండరీల తర్వాత డాట్ బాల్ ఆడిన యశస్వి.. చివరి బంతిని కూడా బౌండరీ కొట్టి 16 పరుగులు పిండుకున్నాడు. ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. యితే ఈ జోరును యశస్వి జైస్వాల్(22) ఎక్కువ సేపు కొనసాగించలేకపోయాడు. స్కాట్ బోలాండ్ బౌలింగ్‌లో క్లీన్ బౌల్డ్‌గా వెనుదిరిగాడు. కేఎల్ రాహుల్‌తో కలిసి యశస్వి జైస్వాల్ తొలి వికెట్‌కు 42 పరుగులు జోడించాడు. కేఎల్ రాహుల్(13), శుభ్‌మన్ గిల్(13), విరాట్ కోహ్లీ(6), దారుణంగా విఫలమవ్వగా.. రిషభ్ పంత్(33 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్స్‌లతో 61) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగాడు.

## మరో విజయంపై కన్నేసిన సౌతాఫ్రికా



- టెంబా బవుమా, ర్యాన్ సూపర్ బ్యాటింగ్
- పాకిస్థాన్‌తో సౌతాఫ్రికా రెండు టెస్ట్‌ల సిరీస్
- రెండో టెస్ట్‌లోనూ భారీ స్కోర్ నమోదు

**కేప్‌టౌన్:** సొంతగడ్డపై పాకిస్థాన్‌తో జరుగుతున్న రెండు టెస్ట్‌ల సిరీస్‌లో సౌతాఫ్రికా ఆధిపత్యం కొనసాగుతోంది. ఇప్పటికే తొలి టెస్ట్ గెలిచి 1–0తో సిరీస్ ఆధిక్యంలో నిలిచిన సౌతాఫ్రికా.. రెండో టెస్ట్‌లోనూ భారీ స్కోర్ చేసింది. శుక్రవారం కేప్‌టౌన్ వేదికగా ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన సౌతాఫ్రికా తొలి రోజు ఆట ముగిసే సమయానికి 80 ఓవర్లలో 4 వికెట్లకు 316 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (232 బంతుల్లో 21 ఫోర్లు, సిక్స్‌తో 176 బ్యాటింగ్) అజే య శతకంతో చెలరేగగా.. కెప్టెన్ టెంబా బవుమా(179 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లతో 106) సెంచరీతో రాణించాడు. క్రీజులో ర్యాన్ రికెల్టన్‌తో పాటు డేవిడ్ బెడింగ్‌హమ్(4 బ్యాటింగ్) ఉన్నాడు. పాకిస్థాన్ బౌలర్లలో సల్మాన్ అఘా రెండు వికెట్లు తీయగా.. మహమ్మద్ అబ్బాస్, ఖుర్రామ్ షెహ్‌జాద్ తలో వికెట్ తీసారు. టెంబా బవుమా–ర్యాన్ రికెల్టన్ నాలుగో వికెట్‌కు 235 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని అందించారు. తొలి టెస్ట్ విజయంతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను దక్కించు కున్న సౌతాఫ్రికా.. అదే జోరులో మరో విజయంపై కన్నేసింది. ఓపెనర్ ఎయిడెన్ మార్క్‌రమ్(17), వియాన్ మల్డర్(5), ట్రిస్టన్ స్టబ్స్(0) విఫలమైనా.. టెంబా బవుమా, ర్యాన్ సూపర్ బ్యాటింగ్‌తో భారీ స్కోర్ నమోదు చేసింది. హోరాహోరీగా సాగిన తొలి టెస్ట్‌లో సౌతాఫ్రికా 2 వికెట్ల తేడాతో విజయం సాధించింది.





## జాన్వీకపూర్‌తో సినిమా చేయను

### రామ్ గోపాల్ వర్మ

జాన్వీకపూర్‌తో సినిమా చేసే ఉద్దేశం ప్రస్తుతానికి తనకు లేదని ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తెలిపారు. జాన్వీకపూర్‌ను ఆమె తల్లి శ్రీదేవితో పోల్చి చూడటాన్ని ఆయన తోసిపుచ్చారు. శ్రీదేవి మరణించినా అభిమానుల ప్రేమ ఏమాత్రం తగ్గలేదని అందుకే ఈవిధంగా పోల్చి చూస్తున్నారని తాజాగా ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన తెలిపారు. "పదహారేళ్ళ వయసు' లేదా 'వసంత కోకిల'.. సినిమా ఏదైనా సరే శ్రీదేవి ప్రదర్శన మాత్రం అద్భుతంగా ఉంటుంది. నిజం చెప్పాలంటే ఆమె యాక్టింగ్ చూసిన తర్వాత నేనొక ఫిల్మ్ మేకర్‌ననే విషయం మర్చిపోయా. ఆమెని ఒక ప్రేక్షకుడిగా చూస్తూ ఉండిపోయా. అది ఆమె స్థాయి" అని ఆయన చెప్పారు. జాన్వీకపూర్‌తో సినిమా చేసే ఉద్దేశం ఏమైనా ఉందా? అని ప్రశ్నించగా.. "నాకు శ్రీదేవి అంటే ఇష్టం. ఆమెను ఎంతో అభిమానిస్తుంటా. ఇన్నేళ్ల కెరీర్‌లో చాలా మంది పెద్ద స్టార్స్, నటీనటులతో నేను కనెక్ట్ అవ్వలేకపోయా. అలాగే, జాన్వీతోనూ సినిమా చేసే ఉద్దేశం ప్రస్తుతానికి లేదు" అని చెప్పారు.



## ఎటెళ్లాలో అర్థం కాక.. రుక్మిణి వసంత్

కథానాయిక రుక్మిణి వసంత్‌కు సంబంధించిన ఆసక్తికరమైన వార్త ఒకటి శాండిల్‌వుడ్‌లో బాగా హల్‌చల్ చేస్తున్నది. వివరాల్లో కెళ్తే.. ఈ ముద్దుగుమ్మ ఇటీవలే ఎన్టీఆర్-ప్రశాంత్‌నీల్ సినిమాకు సంబంధించిన అగ్రిమెంట్‌లో సంతకం చేసింది. తమ సినిమా పూర్తయ్యేంతవరకు మరో సినిమా చేయకూడదని ఒప్పందం సారాంశం. ఇదిలావుంటే.. దీనికంటే ముందే 'కాంతార-2'కు కూడా సైన్ చేసింది. ఈ సినిమా అయ్యేంతవరకూ మరో సినిమా చేయకూడదని రిషబ్‌శెట్టి ఒప్పందం. దానిక్కూడా ఓకే అనేసి, అడ్వాన్స్ అందుకుంది. ఈ రెండు సినిమాలకే కాక, చిన్నాచితకా సినిమాలక్కూడా ఓకే చెప్పిందట. ఈ సినిమాలన్నీ ఈ ఏడాదే షూటింగ్స్ జరుపుకోనున్నాయి. దాంతో తీసుకున్న డబ్బుల్ని వెనక్కి ఇవ్వలేక, ఎటెళ్లాలో అర్థం కాక, బోనులో చిక్కుకున్న ఎలుకలా ఉక్కిరిబిక్కిరి అవుతున్నదట ఈ అందాల భామ. ఓ ప్లానింగ్ లేకుండా అగ్రిమెంట్లపై సంతకాలు చేసినందుకు అటు ప్రశాంత్‌నీల్, ఇటు రిషబ్‌శెట్టి ఈ ముద్దుగుమ్మపై కోపంగా ఉన్నారట. మరి ఈ సమస్యల నుంచి రుక్మిణి ఎలా బయటపడుతుందో చూడాలి. ప్రస్తుతం ఈ వార్త కర్ణాటక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతున్నది.

## నాకు మీ సపోర్టు కావాలి

### - అగ్ర నిర్మాత నాగవంశీ



టాలీవుడ్ అగ్ర నిర్మాత నాగవంశీ అభిమానులను ఉద్దేశించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం ఎక్స్ వేదికగా అభిమానులను రిక్వెస్ట్ చేస్తున్నాడు. వివరాల్లోకి వెళితే.. ఆయన నిర్మాణంలో వస్తున్న తాజా చిత్రం డాకు మహారాజ్ . నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో నటిస్తుండగా.. వాల్తేరు వీరయ్యతో 2023లో బ్లాక్ బస్టర్ అందుకున్న బాబీ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. అయితే ఈ సినిమా జనవరి 12న ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తుంది చిత్రబృందం. ఇదిలావుంటే ఈ సినిమాలోని దబిడి దిబిడి సాంగ్‌పై నెట్టింటా ట్రోల్స్ వస్తున్న విషయం తెలిసిందే. దీంతో మూవీపై కూడా నెగిటివ్ ట్రెండ్ చేస్తున్నారు నెటిజన్లు. మరోవైపు ఎన్టీఆర్ ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై ఆసక్తి చూపించట్లేదు. ఇప్పటికే నందమూరి ఫ్యామిలీలో ఉన్న గొడవలతో బాలకృష్ణ, తారక్ దూరంగా ఉంటూ వస్తున్నారు. రీసెంట్‌గా దేవర సినిమా అప్పుడు కూడా బాలకృష్ణ ఎటువంటి రెస్పాన్స్ ఇవ్వకపోవడంతో ఈ వివాదం మరింత ముదిరింది. దీంతో బాలకృష్ణ డాకు మాహరాజ్‌ని టార్గెట్ చేస్తున్నారు తారక్ ఫ్యాన్స్. అయితే ఈ వివాదం ముదురుతున్న నేపథ్యంలో మూవీకి సంబంధించి ఆసక్తికర పోస్ట్ పెట్టాడు నిర్మాత నాగ వంశీ. ఇది మన అందరి సినిమా. నాకు మీ అందరి సపోర్ట్ చాలా అవసరం. అందరం ప్రశాంతంగా ఉండి మన సినిమా అతి పెద్ద బ్లాక్ బస్టర్ సక్సెస్ అవ్వటానికి ప్రయత్నిద్దాం. ప్రేమతో మీ నాగవంశీ అంటూ రాసుకోచ్చాడు. కాగా ఇందుకు సంబంధించిన ట్వీట్ వైరల్‌గా మారింది.



## త్రివిక్రమ్‌తో తరువాత ఆ దర్శకుడితో అల్లుఅర్జున్..?



పుష్ప-2'తో బాక్సాఫీస్ రికార్డులన్నింటినీ చెడుగుడు ఆడేశాడు బన్నీ. త్రివిక్రమ్‌తో చేయబోయే ఆయన నెక్ట్స్ సినిమాపై అంచనాలు భారీ స్థాయిలో ఉన్నాయి. ఈ ఏడాది మిడిల్‌లో ఈ సినిమా మొదలు కానున్నదని చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ ప్రకటించారు. ఇదిలావుంటే.. ఈ సినిమా తర్వాత మరో సినిమాను కూడా ఓకే చేసే పనిలో ఉన్నారు అల్లు అర్జున్. ఇటీవలే దర్శకుడు కొరటాల శివ.. బన్నీని కలిసి ఓ కథ వినిపించారని విశ్వసనీయ సమాచారం. త్రివిక్రమ్‌తో చేయబోయే సినిమా వచ్చే ఏడాది చివర్లో విడుదల అంటున్నారు. ఇక కొరటాలకు 'దేవర-2' ఉండనే ఉంది. ఈ రెండు సినిమాలు పూ-ర్తవ్వగానే ఈ నయా ప్రాజెక్ట్ పట్టాలెక్కుతుందని సమాచారం. మరి బన్నీ కోసం కొరటాల ఎలాంటి కథను తయారు చేశారో, ఈ సినిమా నిర్మించేదెవరో.. తదితర విషయాలు తెలియాలంటే ఇంకొన్ని రోజులు ఆగాల్సిందే...

'పోలీస్ క్యారెక్టర్‌లో నటించాలన్నది నా డ్రీమ్. ఎప్పటి నుంచో అవకాశం కోసం ఎదురుచూస్తున్నా. కెరీర్ ఆరంభంలోనే ఇలాంటి పాత్ర లభించడం ఆనందంగా ఉంది' అని చెప్పింది మీనాక్షి చౌదరి. అనతికాలంలోనే తెలుగు అగ్ర కథానాయికల్లో ఒకరిగా గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ నటించిన తాజా చిత్రం 'సంక్రాంతికి వస్తున్నాం'. వెంకటేష్ కథానాయకుడిగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన ఈ సినిమా ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకొస్తున్నది. ఈ సందర్భంగా శుక్రవారం మీనాక్షి చౌదరి పాత్రికేయులతో మాట్లాడింది. తాను ఇప్పటివరకు కామెడీ జోనర్ సినిమా చేయలేదని, తొలిసారి ఈ తరహా పాత్రలో నటించడం కొత్త అనుభూతినిచ్చిందని తెలిపింది. ఇందులో తాను యాక్షన్ సీక్వెన్స్ కూడా చేశానని, ఆ ఎపిసోడ్స్‌ను ప్రేక్షకులు బాగా ఎంజాయ్ చేస్తారని చెప్పింది. 'పోలీస్ పాత్ర కోసం ఎలాంటి రిఫరెన్స్ తీసుకోలేదు. మా నాన్న ఆర్మీ ఆఫీసర్ కాబట్టి వారి బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్ మీద అవగాహన ఉంది. నేను కూడా లేడీ పోలీసుల తాలూకు కొన్ని విషయాలను సేకరించాను' అని చెప్పింది.

## ఆ క్యారెక్టర్‌లో జీవించాలన్నది నా డ్రీమ్ : మీనాక్షి చౌదరి

వెంకటేష్ వంటి సీనియర్ నటుడితో కలిసి నటించడం ఆనందంగా ఉందని, ఆయన ఎప్పుడూ ప్రశాంతగా కనిపిస్తారని, కామెడీ టైమింగ్ అద్భుతంగా ఉంటుందని మీనాక్షి చౌదరి పేర్కొంది. గత ఏడాది సంక్రాంతికి 'గుంటూరు కారం'తో ప్రేక్షకుల్ని పలకరించానని, ఈ ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం'లో భాగమయ్యానని, ఈ పండగ తనకు కలిసొచ్చిందని ఆనందం వ్యక్తం చేసింది. ప్రస్తుతం నవీన్ పొలిశెట్టితో ఓ సినిమా చేస్తున్నానని, మరో రెండు చిత్రాలను త్వరలో ప్రకటిస్తానని మీనాక్షి చౌదరి తెలిపింది.

Printed, Published and Owned by **Adula Thirupathi,** Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street,Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. **Editor: Adula Thirupathi.** Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO : **TELTEL/2023/87657**